డిజిటల్ న్యూస్ పేపర్

గురువారం 23, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ఆంధ్రప్రదేశ్‌లో ఐటి అభివృద్ధికి
# సహకారం అందించండి!

- గేట్స్ ఫౌండేషన్ కార్యక్రమాలకు ఏపిని గేట్ వేగా నిలపండి
- మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్‌తో చంద్రబాబు, లోకేష్ భేటీ

దావోస్: మైక్రో సాఫ్ట్ అధినేత, ప్రపంచ ఐటి దిగ్గజం బిల్ గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ ప్రొమెనేడ్ మైక్రోసాఫ్ట్ కేఫ్‌లో భేటీ అయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తమపై నమ్మకంతో మైక్రోసాఫ్ట్ ఐటి కేంద్రాన్ని నెలకొల్పడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయిన విషయాన్ని బిల్ గేట్స్ కు చంద్రబాబు గుర్తుచేశారు.



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఎపిలో ఐటి అభివృద్ధికి సహాయ, సహకారాలను మిగతా.. 2లో

# పెట్టుబడుల కోసం
# పట్టువదలని విక్రమార్కుడు!

- యువత ఉపాధి కల్పన కోసం లోకేష్ భగీరథ యత్నం

ఎక్కడ సమస్యలుంటే అక్కడే ఆయన 'లోకేష'న్. చిన్న వయసులోనే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పగ్గాలు అందుకున్న ఆయన.. అటు మంత్రిగా కూడా నిమిషం తీరికలేకుండా పనిచేస్తున్నారు. ఈ విషయంలో ఆయన తండ్రికి జిరాక్సు! ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రచ్చబండ పేదలకు వేదికగా మారింది. అటు శాఖాపరంగా విద్య, ఐటి రంగాలపై తనదైన ముద్ర వేస్తున్న యువనేత.. ఇప్పుడు జగన్ జమానా పుణ్యాన కుప్పకూలిన వ్యవస్థలను నిలబెట్టేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం పట్టువదలని విక్రమార్కుడిలా ప్రపంచయాత్రకు బయలుదేరారు. సొంత గడ్డ బిడ్డలు ఉద్యోగ-ఉపాధి కోసం, పక్క రాష్ట్రాలకు పరుగులు పెట్ట కుండా వారిని నిలువరించి..పుట్టిన గడ్డపైనే ఉపాధి-ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఆ విక్రమార్కుడి ప్రస్తుత లక్ష్యం. ఆ పట్టువదలని విక్రమార్కుడే మంత్రి నారా లోకేష్.

రాష్ట్రంలో గత అయిదేళ్ల దమన పాలకుల పాలనలో సానుకూల పెట్టుబడి వాతావరణం ధ్వసం అయింది.మళ్ళీ పారిశ్రామిక రంగాన్ని జేగీయ మానంగా వెలిగించడానికి విద్య,ఐటీ శాఖల మంత్రి గా నారా లోకేష్ భగీరథ యత్నం చేస్తున్నారు. పారిశ్రామికాభివృద్ధితోనే పసిడి కాంతులని గుర్తించి.. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేసి, ఆ రంగంలో వృద్ధి రేటు భారీగా పెంచి నిరుద్యోగ సమస్యను పరిష్కరించి యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన కోసం ఐటీ లోకేష్ భగీరథ యత్నమే చేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఇటీవల అమెరికా లోని వివిధ నగరాల్లో పర్యటించి.. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలయి రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యంగా విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికాలో విస్తృతంగా పర్యటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు వున్న అపార అవకాశాలు వివరించి భారీ పెట్టుబడులను ఆకర్షించి పారిశ్రామికీకరణను కొత్త పుంతలు తొక్కించాలని, ప్రోత్సాహకాలు ప్రకటించి మెప్పించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక,వ్యాపార దిగ్గజాలు రాష్ట్రానికి రావడానికి గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

మాటల మనిషిని కాదని, చేతల మనిషినని నిరూపించుకుంటున్నారు లోకేష్. విదేశీ, స్వదేశీ పెట్టుబడులను పెద్దయెత్తున ఆకర్షించి పారిశ్రామికాభివృద్ధి సాధించి.. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అయిదేళ్ల లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి యువత కు బంగారు బాటలు వేయాలని, కాలికి బలపం కట్టుకొని విదేశాలలో పర్యటిస్తూ, పెట్టుబడులపై వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలవుతున్నారు.

అందులో భాగంగా ఎలక్ట్రానిక్ వెహికల్స్ ఈవీ పరిశ్రమకు అనంతపురం జిల్లా అనుకూలమైన ప్రదేశం పెట్టుబడులు పెట్టండి అంటూ టెస్లా కంపెనీని కోరారు. స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించాలని, అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని చెప్పగా, టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా మంత్రి లోకేష్ అమెరికా పర్యటన కొనసాగింది. మైక్రో సాఫ్ట్ సిఈవో సత్య నాదెండ్లను అమెరికాలో కలిశారు ఆయన. రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ కు, సాంకేతిక సహకారం అందించాలని,అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని, ఏపీని సందర్శించాలని సత్య నాదెళ్లను మంత్రి లోకేష్ ఆహ్వానించారు.

సాంకేతిక రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా కొత్త ఐటీ హబ్బులు, ఇన్నోవేషన్ పార్కులు నిర్మిస్తున్నామని, ప్రపంచ స్థాయి సంస్థలకు ఏపీ ప్రాంతీయ కేంద్రంగా మారే అవకాశాలున్నాయని, క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్ల ఏర్పాటుతో ఏపీకి ఎక్కువ అవకాశాలు లభిస్తాయని, పెట్టుబడి అనుకూల విధానాలు, భూమి, నీరు సమృద్ధిగా ఉందని, క్లౌడ్ సేవల్లో మైక్రోసాఫ్ట్ నాయకత్వంతో కలిసి వెళ్లాలని,సాంకేతిక పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని.అగ్రిటెక్ ఏఐ అనుసంధానంతో రాష్ట్ర సాగు రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, ఉత్పాదకతను పెంచే సాగు విధానాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు మంత్రి లోకేష్.

అమెరికా పర్యటనలో భాగంగా శాన్ ఫ్రాన్సిస్కోలోని ఇండియాస్పోరా యుఎస్ ఇండియా ప్రతినిధుల సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం, గూగుల్ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి, సంస్థ సిఈవో, వైస్ ప్రెసిడెంట్ల ను కలిసి విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని వారికి విజ్ఞప్తి చేయడం, యువతలో నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ సిటీ కార్యక్రమాలకు సహకరించాలని, ఈ-గవర్నెన్స్, డిజిటల్ విద్యకు ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని గ్లోబల్ టెక్ హబ్‌గా మారబోతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

సేల్స్‌ఫోర్స్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లలను కలిసి ఆంధ్రప్రదేశ్ స్టార్టప్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని, ఏపీలో ఏఐ వర్సిటీ, డాటా సెంటర్లు రాబోతున్నాయని.పెట్టుబడులకు ఇదే సరైన సమయమని లోకేష్ వారికి వివరించారు. లాస్‌వేగాస్‌లోని ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్ ప్రాంగణంలో పెప్సికో మాజీ సీఈవో ఇంద్రానూయి, సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షియాతో విడివిడిగా సమావేశమయ్యి టెక్నాలజీ, తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతివ్వాలని కోరారు.

విద్య, సాంకేతిక ఆధారిత నైపుణ్యాల అభివృద్ధితో యువతకు సాధికారత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మిగతా.. 2లో









# మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు

- ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నాం
- తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం
- భారతదేశంలో ఈవీ వాహనాలు అత్యధికంగా అమ్ముడుపోయే రాష్ట్రం తెలంగాణ
- రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచన
- దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




దావోస్: ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు, మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది.

తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్‌ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా మిగతా.. 2లో



# గూగుల్ క్లౌడ్ విస్తరణకు
# ఏపీ అనుకూలం

- విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటును పరిశీలించండి
- మూలపేట లో పెట్టుబడులకు పెట్రోనాస్ సంస్థకు ఆహ్వానం
- దావోస్ వేదికగా ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- పెప్సికో ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి చర్చలు

దావోస్: సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి కోరారు.

సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా వుంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు.

### గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు

క్లౌడ్ ప్రొవైడర్‌లో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ 'డేటా సిటీ' ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మిగతా.. 9లో



03

తప్పు చేసి కులానికి ఆపాదించడం ఏమిటి?



03

హెూం మంత్రి సొంత జిల్లాలోనే మహిళా భద్రత శూన్యం



03

సైఫ్ ఇంత త్వరగా కోలుకోవడం సాధ్యమేనా?

## తెలంగాణకు
# భారీ ఒప్పందం

- దావోస్ వేదికపై కొత్త రికార్డు
- రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, సోలార్ పవర్ ప్రాజెక్టులు
- మూడు చోట్ల నెలకొల్పనున్న సన్ పెట్రో కెమికల్స్
- రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం
- రాష్ట్ర చరిత్రలో ఇదే భారీ పెట్టుబడుల రికార్డు

హైదరాబాద్: దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో



ఎన్నడూ లేనంత భారీ పెట్టుబడులను సమీకరించింది. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో మిగతా.. 2లో

# మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

- 20 మంది ప్రయాణికులు మృతి
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం?

జల్గావ్: మహారాష్ట్రలోని జల్గావ్‌లో మధ్యాహ్నం రైలు ప్రమాదం చోటు చేసుకుంది, జలగావ్ లోని పరండా రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదశాత్తు పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వ్యాపించడంతో 20 మంది ప్రయాణికులు మరణించారు.

వారు ప్రయాణిస్తున్న రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు మిగతా.. 2లో



## రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

- రేవంత్ అనాలోచిత నిర్ణయాలతోనే అన్నదాతల ఆత్మహత్యలు
- కమిటీ వెనుక రాజకీయం లేదు. . కేవలం రైతు సంక్షేమం కోసమే అధ్యయన కమిటీ
- ఈ 24 నుంచి నెల రోజుల పాటు రాష్ట్రమంతటా కమిటీ పర్యటన
- లక్ష కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్: రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే అన్నారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు. రేవంత్ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతోనే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. రైతు ఆత్మహత్యలపై వేసిన తమ కమిటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశ్యం లేదన్న మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 23, జనవరి 2025 ‖

## ఆంధ్రప్రదేశ్‌లో ఐటి అభివృద్ధికి సహకారం అందించండి!

**మొదటి పేజీ తరువాయి..**

అందించాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటుచేయబోతున్న వరల్డ్ క్లాస్ ఎఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వామ్యం వహించండి. ద

మీ అమూల్యమైన సలహాలు మా రాష్ట్రంలో ఐటి అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఎపిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయా గ్నోస్టిక్స్‌ను ఏర్పాటు చేయడానికి బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరపున ఎపి ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించండి.

రాష్ట్రంలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకో సిస్టమ్‌ను నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్‌బోర్డ్‌ల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరపున నైపుణ్య సహకారాన్ని అందించండి. దక్షిణ భారతంలో బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఎపిని గేట్‌వేగా నిలపండి.

మీ సహకారంత స్థానికంగా ఉత్పత్తులపై ప్రపంచ ఆవిష్కరణలను అమలు చేసేలా ఎపి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. విజనరీ లీడర్ చంద్రబాబును చాలాకాలం తర్వాత కలవడం ఆనందంగా ఉంది, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బిల్ గేట్స్ చెప్పారు.

## తెలంగాణకు భారీ ఒప్పందం

**మొదటి పేజీ తరువాయి..**

భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది.

నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల



పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ మూడు ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3400 మెగావాట్లు. వీటికి 5440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది.

ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావటం విశేషం.సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వి తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు.

పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు.

సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు.

హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని అన్నారు. తమ ప్రభుత్వం జరిపిన సంప్రదింపులు, తమ చర్చలు ఫలించాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇంత భారీ పెట్టుబడుల ఒప్పందం సాధించటం ఆనందంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

తాము చేపట్టబోయే ప్రాజెక్టు తెలంగాణలోనే కాకుండా దేశంలోనే అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని సన్ పెట్రో కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ సాంఘ్వి ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ పెట్టుబడుల గమ్య స్థానంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం గర్వంగా ఉందన్నారు.

## రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

**మొదటి పేజీ తరువాయి..**

కేటీఆర్, కేవలం రైతాంగానికి అండగా నిలబడాలన్న ఆలోచన తప్ప ఇంకేం లేదన్నారు.

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో సమావేశమైన అధ్యయన కమిటీ తొలి సమావేశం తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ఆదిలాబాద్ బ్యాంకులో ఆత్మహత్య చేసుకున్న రైతు విషాద ఘటనే ఈ కమిటీ వేయడానికి కారణమని చెప్పారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ గారి ఆదేశం మేరకు ఏర్పాటైన ఈ కమిటీ ఈ నెల 24వ తారీఖు నుంచి పూర్వ ఆదిలాబాద్ జిల్లా నుంచి పని ప్రారంభిస్తుందన్నారు.

రాబోయే నెల రోజులపాటు అన్ని జిల్లాలలో అన్ని వర్గాల రైతులను కలిసి రుణమాఫీ ఎంత మేరకు జరిగింది? అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుంది? కరెంటు సరఫరా ఎలా ఉంది? సాగు పరిస్థితి ఎలా ఉంది? మద్దతు ధర దొరకుతుందా? బోనస్ ఏమైంది? కొనుగోలు కేంద్రాలు ఏమయ్యాయి? రైతు వేదికలు పనిచేస్తున్నాయా? వంటి అంశాలను అధ్యయనం చేస్తుందన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు ఆత్మహత్యలకు కారణాలను అధ్యయనం చేసి నివేదికను రూపొందిస్తుందన్నారు. ఆ నివేదికను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తుందన్నారు.

రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్ గాంధీ నాయకత్వంలో వరంగల్ వేదికగా రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చిందన్నారు కేటీఆర్. 2 లక్షల రుణమాఫీ, 15 వేల రైతు భరోసా, మద్దతు ధర, బోనస్ ఇవ్వడంతో పాటు విస్తారంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తామని చెప్పిన కాంగ్రెస్ హామీలను నమ్మి రైతులు ఆ పార్టీకి అధికారాన్ని అప్పగించారన్నారు. అయితే ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ దారుణంగా విఫలమైందన్నారు.

రైతుల పట్ల కెసిఆర్ గారికున్న ప్రేమ, ఆర్తి ప్రస్తుత పాలకుల్లో మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్న పెద్దల మాటను వందకు వంద శాతం నమ్మి అందుకు తగ్గట్టుగానే 65 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా ఆధారపడిన వ్యవసాయరంగ సంక్షేమానికి కేసీఆర్ గారు ఎన్నో కార్యక్రమాలను అమలుచేశారని చెప్పారు. రైతు బంధు, రుణమాఫీ పేరుతో లక్ష కోట్ల రూపాయలను నేరుగా 70 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక ముఖ్యమంత్రి భారత దేశ చరిత్రలో కేసీఆర్ ఒక్కరే అన్నారు.

కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్లో ఆత్మవిశ్వాసం అపారంగా ఉండేదని కేటీఆర్ తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, భూమిశిస్తు రద్దు, నీటి తీరువ రద్దు, చిన్న నీటి వనరులైన చెరువులను కాపాడే మిషన్ కాకతీయ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణాలతో స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటివరకు ఎవరూ చేయని విప్లవాత్మక పనులను రైతుల కోసం కేసీఆర్ గారు చేశారని చెప్పారు. రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన రాష్ట్రంగా తెలంగాణను కేంద్రప్రభుత్వమే పార్లమెంటులో ప్రశంసించిందన్నారు.

ఒకే అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుందన్న అపోహాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్న కేటీఆర్, తమ హయాంలో 6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులను మీ-సేవ కార్యాలయాల్లో ఇచ్చామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న పబ్లిసిటీ పచ్చి తమకు లేదన్నారు. రుణమాఫీ, రైతుబంధు గురించి గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్న కేటీఆర్, ఆ ఆందోళల్లో ఎక్కడా తమ పార్టీ నేతలు లేరన్నారు.

హోంమంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు పడకేశా యని కేటీఆర్ విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్షాల మీద అక్రమకేసులు బనాయించడం, సోషల్ మీడియా పోస్టులకు భయపడి అరెస్టుల చేసే తాపత్రయం సిఎం రేవంత్ ది అన్నారు. ముఖ్యమంత్రి ప్రాధాన్యం ఫార్ములా కేసైతే, తమ ప్రాధాన్యత ఫార్మర్ అన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా త్వరలోనే నల్లగొండలో రైతు ధర్నా నిర్వహిస్తామన్నారు.

## పెట్టుబడుల కోసం
# పట్టువదలని విక్రమార్కుడు!

**మొదటి పేజీ తరువాయి..**

ముందుకు సాగుతున్న ,ఏపీలో సాంకేతిక పర్యావరణ వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను ప్రత్యక్షంగా చూడటానికి ఒకసారి రాష్ట్రాన్ని సందర్శించాలని కోరగా, ఇంద్రానూయి సానుకూలంగా స్పందించి ఏపీలో పెట్టుబడులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ సేవల్లో కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ సీఆర్ఎంను మెరుగుపరచడానికి సేల్స్‌ఫోర్స్ ఐన్‌స్టీన్ అర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ని ఏపీలో పరిచయం చేయాలని సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షియాను కోరారు. స్మార్ట్ గవర్నెన్స్, ఏఐ డ్రివెన్ ఎకానమీపై దృష్టి సారించామని, ఏపీలో ఏఐ స్కిలింగ్ కార్యక్రమాలను ప్రారంభించేందుకు సహకరించాలని కోరారు. సేల్స్‌ఫోర్స్ ఏఐ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు, ప్రాక్టికల్ ట్రైనింగ్, టెక్ స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేసేందుకు స్థానిక స్టార్టప్‌లకు ఏఐ టూల్స్, మెంటార్‌షిపను అందించాలని లోకేష్ కోరగా.. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ సహచర బృందంతో మాట్లాడతానని క్లారా తెలిపినట్లు సమాచారం.

విశాఖను ఐటీ డెస్టి నేషన్‌గా మారుస్తానని హామీ ఇచ్చి, తన మాటను మొదటి నాలుగు నెలల్లోనే నిలబెట్టుకున్నారు లోకేశ్. ప్రముఖ ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ దిగ్గజ కంపెనీ టీసీఎస్‌ను విశాఖకు వచ్చేందుకు కృషి చేశారు. విశాఖలో టీసీఎస్‌ని ఏర్పాటు చెయ్యడం ద్వారా పది వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలుస్తుంది. టీసీఎస్ విశాఖకు రావడంతో మరికొన్ని పెద్ద ఐటీ కంపెనీలు అక్కడకు వచ్చే అవకాశం ఉంది.

ఇక చిన్న కంపెనీల విషయం చెప్పాల్సిన అవసరం లేదు. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రోత్సాహానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తుండగా, రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా పెట్టుబడులు బారులు తీరే అవకాశం వుంది. పెట్టుబడుల్లో రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దే క్రమంలో టీసీఎస్ విశాఖకు రావడం ముఖ్యమైన మైలురాయిగా చెప్పాలి.

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ క్రమంగా గమ్యస్థానంగా మారుతోందని చెప్పడానికి ఇప్పటికే లులూ, ఒబెరాయ్, బ్రూక్‌ఫీల్డ్, సుజలాన్ వంటి సంస్థలు ముందుకు రాగా మరికొన్ని సంస్థలు రాష్ట్రానికి రావడానికి సిద్ధపడుతున్నాయి.టీసీఎస్ విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించేందుకు సంసిద్ధం కావడంతో విశాఖ ఐటీ హబ్‌గా మారనున్నదని చెప్పవచ్చు.దీంతో ఉత్తరాంధ్ర యువత ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నైవంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు. రాష్ట్రంలో తమ సేవలను భారీగా విస్తరించేందుకు హెచ్‌సీఎల్ కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని, ఆ దిశగా కార్యాచరణ ప్రణాళిక అమలుకు అడుగులు వేస్తున్నట్లుగా ఐటీ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. హెచ్‌సీఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ లోకేష్ తో సమావేశమయిన సందర్భంగా.. రాష్ట్రంలో తమ సంస్థ విస్తరణ ద్వారా మరో 5,500 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో ఆరు కొత్త పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించింది. కొత్త ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుతో రాష్ట్రాల్లో గణనీయమైన పారిశ్రామికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ కొత్త పార్కుల్లో పారిశ్రామిక కార్యకలాపాల ద్వారా రూ.లక్షన్నర కోట్ల విలువ చేసే పెట్టుబడులను ఆకర్షించవచ్చు. అందులో సగం పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు ఆస్కారం ఉంటుంది. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కొత్త పార్కుల ఏర్పాటు లక్ష్యం.

దేశంలో ఏ రాష్ట్రానికీ లేని విధంగా మనకు 10 ఓడరేవులు,10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా, లాజిస్టిక్స్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. దేశంలోని పశ్చిమ తీరం కంటే తూర్పు తీర ప్రాంతం రోడ్డు, రైలు, విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానమై ఉంది. ఇవన్నీ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చేవారికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి వంటి రంగాల్లో ఎక్కువ పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.

దేశంలో టాప్-5 రాష్ట్రాలతో పోటీపడే విధంగా ఎపి విధానం ఉండాలని గతంలో ఉన్న ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకురావాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులను ఆకర్షించి రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పేలా ప్రోత్సహించడంతోపాటు, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి తగిన సూచనలు, సలహాలతో ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. దృఢమైన కార్యాచరణతో పారిశ్రామిక రంగాన్ని జేగీయమానంగా వెలిగించడానికి విద్య,ఐటీ మంత్రి గా నారా లోకేష్ భగీరథ యత్నం చేస్తున్నారు.తాజాగా పెట్టుబడుల లక్ష్యంగా సాగుతున్న లోకేష్ దావోస్ పర్యటన ఆశావహకంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ స్థాయి కంపెనీలు, వివిధ రంగాల్లో పేరున్న పారిశ్రామికవేత్తలతో లోకేష్ విడిగా భేటీ అవుతున్నారు.

దావోస్‌లో సైతం సత్యనాదెళ్ల, మైక్రోసాఫ్ట్ అధిపతి బిల్‌గేట్స్, విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్ జీ, సింగపూర్ వర్సిటీ ఈడి మాథ్యూ ఉక్ చాంగ్, ఆక్సెస్ హెల్త్ కేర్ సీఈఓ అనురాగ్ జైన్, స్విస్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నికోలస్ సామ్యూల్ గగ్గర్, స్నైడర్ సిఇఓ దీపక్ శర్మ, ఎయిరిండియా సీఇఓ క్యాంప్ బెల్ విల్సన్, జిఎంఆర్ ఇన్ ఫ్రా కార్పొరేట్ చైర్మన్ గ్రంధి కిరణ్ కుమార్, జిఎస్ఎంఎ (యుకె) డైరక్టర్ జనరల్ వివేక్ బద్రీనాథ్, రోబస్ట్ ఎఐ సిఇఓ ఆంటోనీ జూలెస్, పెప్సికో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అథినా కనౌరియా, ఆగరి (యుఎస్ఎ) సిఇఓ సార్ యోస్కోవిట్జ్, టెమాసెక్ స్ట్రాటజిక్ హెడ్ రవి లాంబా వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, ఉత్పత్తిదారులతో లోకేష్ వరస భేటీలు నిర్వహిస్తు న్నారు. జగన్ జమానాలో కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడమే కాదు. ఏపీ యువత ఉద్యోగ-ఉపాధి కోసం బయట రాష్ట్రాలకు వెళ్లకుండా, సొంత గడ్డపైనే వారికి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆయన.. కాళ్లకు బలపాలు కట్టుకుని ప్రపంచదేశాల్లోని పెట్టుబడుదారుల వెంటపడి మరీ, కంపెనీలు తీసుకువచ్చేందుకు పట్టువదలని విక్రమా ర్కుడిలా పనిచేస్తున్నారు. దావోస్ పర్యటనలో తండ్రి చంద్రబాబునాయుడు ఉన్నప్పటికీ, పేరున్న కంపెనీలతో లోకేష్ విడిగా ముచ్చటిస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో చదివిన ఏకైక భారత మంత్రి అయిన లోకేష్‌కు, మిగిలిన వారిలా భాషా సమస్యలు లేకపోవడం ఒక ప్లస్ పాయింట్. అవును.. లోకేష్ పట్టువదలని విక్రమార్కుడే. అది యువగళం పాదయాత్రలో తెలుగుప్రజలంతా దర్శించినదే!

**- నీరుకొండ ప్రసాద్**

## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి..**

భయంతో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ నుంచి దూకారు. ప్రాణాలు కాపాడుకునేందుకు కిందకు దూకిన ప్రయాణికులను ఎదురుగా వస్తున్న బెంగుళూరు ఎక్స్ ప్రెస్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 20 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. అయితే, ఈ ప్రమాదంలో చాలా మంది గాయపడినట్లు తెలుస్తోంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు రావడంతో ప్రయాణికులు చైన్‌ను లాగారు. దీంతో, ప్రయాణికులు రక్షించు కునేందుకు ట్రాక్‌పై దూకినట్లు తెలుస్తోంది.

అదే సమయంలో జల్‌గావ్‌లో మరో వైపు అతి వేగంతో వెళ్తున్న బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌తో ప్రయాణికులను అతి వేగంతో ఢీ కొట్టింది. జల్గావ్‌లోని పచోరా లోని పర్ధాడే వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు సమా చారం.. 35 నుంచి 40 మంది ప్రయాణికులు ఎక్స్‌ప్రెస్ నుంచి దూకినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఎక్స్‌ప్రెస్‌లో పొగలు రావడంతో చైన్ లాగిన తర్వాత ప్రయాణికులు రైలు దూకి దూకి ట్రాక్ దాటుతుండగా



ప్రమాదం జరిగిందని కొందరు చెబుతున్నారు.

ప్రమాద విషయం తెలియగానే పోలీసులు, రైల్వే సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు

**మొదటి పేజీ తరువాయి..**

అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్ లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశాం.భారతదేశంలోనే ఈవీ వాహనాలు




అత్యధికంగా అమ్ముడుపోయే రాష్ట్రం తెలంగాణ. మొబిలిటీ ఒక్కటే అన్నిం టికీ పరిష్కారం కాదు. ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అను కూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశ పెడుతున్నాం. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తాం. నగరాల అభివృద్ధికి, వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయా లున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయి.

హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ. నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం. అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫె డరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్‌కు కృతజ్ఞతలు.

## ప్రభుత్వ స్కూళ్లకు ప్రభుత్వం శుభవార్త

### 1450 కోట్లతో స్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్లులు, క్రీడా మైదానాలను అభివృద్ధి


**విజయవాడ:** ప్రభుత్వ స్కూళ్లకు శుభవార్త. రూ.1450 కోట్లతో స్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్లులు, క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తామని గురుకుల స్కూళ్ల కార్యదర్శి మస్తానయ్య ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా



విద్యార్థులకు ఆధునిక వసతులు అందించడమే లక్ష్యమని ఆయన వివరించారు. 2026 నాటికి రాష్ట్రంలోని 855 స్కూళ్లలో ఈ ఆధునిక వసతులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు మస్తానయ్య తెలిపారు. దీని ద్వారా విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరగడంతో పాటు వారి ప్రగతికి తోడ్పడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

చిత్తూరు జిల్లా కలికిరి, పీలేరు గురుకులాలను జూనియర్ కాలేజీలుగా మార్చాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు మస్తానయ్య వెల్లడించారు. ప్రస్తుతం గురుకులాల పరిధిలో 50 స్కూళ్లు, 10 జూని యర్ కాలేజీలు, ఒక డిగ్రీ కాలేజీ ఉన్నాయని మస్తానయ్య వివరించారు. ఈ సంస్థలన్నింటిని మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

విద్యా వ్యవస్థను పటిష్ఠంగా మార్చేందుకు తీసుకుంటున్న ఈ చర్యలను విద్యా వర్గాలు ప్రశంసిస్తున్నాయి.



## ఈట్ రైట్ స్టేషన్
## విజయవాడ

**విజయవాడ, మహానాడు:**

విజయవాడ రైల్వేస్టేషన్ మరో మైలు రాయిని అధిగమించింది. పరిశుభ్రమైన, సురక్షితమైన ఆహార విధానాలను అవలం బించినందుకు ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి విజయవాడ రైల్వే స్టేషన్‌కు 'ఈట్ రైట్ స్టేషన్' ధ్రువీకరణ లభించింది. 85 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించి విజయవాడ ఆదర్శప్రాయమైన ప్రామాణిక 5 స్టార్ 'ఈట్ రైట్ స్టేషన్' సర్టిఫికేషన్‌ను సాధించింది.




**రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రామచంద్రపురం నియోజవర్గంలో వినూత్న రీతిలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు.**

**42 అడుగుల భారీ ఎత్తు ఉన్న మంత్రి లోకేష్ కటౌట్‌ను ఆవిష్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి నాయకులు.**

డిజిటల్ న్యూస్ పేపర్

బుధవారం 22, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,21,041

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మూర్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, జనవరి 2025



## ఆంధ్రప్రదేశ్‌లో ఆర్ అండ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

- ష్నైడర్ ఎలక్ట్రిక్ సిఇఓ దీపక్ శర్మతో మంత్రి లోకేష్ భేటీ



**దావోస్:** ష్నైడర్ ఎలక్ట్రిక్ ఎండి, సిఇఓ దీపక్ శర్మతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆసియా పసిఫిక్ దేశాలకు ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా ఉంది. సువిశాల తీర ప్రాంతం, 3 ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఎపిలో నెలకొని ఉన్నాయి. స్థానిక యువతలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించి, నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎపిలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటుచేయండి.

2026నాటికి భారత్ లో రూ.3,200 కోట్లు పెట్టుబడి పెట్టాలన్న మీ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌ను చేర్చండి. పునరుత్పాదక ఇంధన వనరులు, పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటుచేసేందుకు వీలు భూసేకరణను సులభ తరం చేసేందుకు ఎపి ప్రభుత్వం మద్దతు నిస్తుంది. రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు స్థానిక మ్యానుఫ్యాక్చరర్స్ నుంచి కాంపొనెంట్స్ సోర్సింగ్ చేయడం, స్థానిక సప్లయ్ చైన్ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి సహకారం అందించండి.

విజయవాడ, విశాఖపట్నం వంటి కీలక నగరాల్లో స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలులో భాగంగా ఎలక్ట్రిక్ నైపుణ్యాలను అందించండి. సమర్థవంతమైన పట్టణ ప్రణాళికలు, స్మార్ట్ గ్రిడ్‌లు, ఐఓటి ఆధారిత సొల్యూషన్స్‌లో ఎపి ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించండి. పునరుత్పాదక శక్తి, పారిశ్రామిక ఆటోమేషన్‌లో నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, భవిష్యత్- వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి సాంకేతిక సంస్థలు, స్థానిక విశ్వవిద్యాలయాలతో కలసి పనిచేయాలని కోరారు.

ష్నైడర్ ఎలక్ట్రిక్ దీపక్ శర్మ మాట్లాడుతూ... తమ సంస్థ భారత్ లోని 9 రాష్ట్రాల్లో కార్యకలాపాల విస్తరణకు 3,200 కోట్లు పెట్టుబడి పణాళికలను ఇప్పటికే ప్రకటించింది. దేశంలోని 9 రాష్ట్రాల్లో 1.2 మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని జోడించడం కూడా మా ప్రణాళికలో భాగంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై కంపెనీ సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని దీపక్ శర్మ తెలిపారు.

## తప్పు చేసి కులానికి ఆపాదించడం ఏమిటి?

- జగన్‌కు ఏబీ వెంకటేశ్వరరావు క్షమాపణలు చెప్పాలి
- చంద్రబాబు ఆదేశాలతోనే ఏబీవీ రెచ్చిపోయాడు
- ఒక్క కమ్మకులం ఓట్లతోనే చంద్రబాబు సీఎం కాలేదు
- ఆ విషయాన్ని ఏబీ వెంకటేశ్వరరావు గుర్తుంచుకోవాలి
- జగన్‌కు కులాన్ని ఆపాదించడం చంద్రబాబు తరం కాదు
- ఏబీవీ వ్యాఖ్యలపై ఇప్పటికైనా పవన్‌కళ్యాణ్ స్పందించాలి
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ తలశిల రఘురాం





**తాడేపల్లి:** తప్పు చేసి ఏసీబీ కేసు ఎదుర్కొన్న రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు కుల దురహంకారంతో ప్రవర్తించడం ఏ మాత్రం సరికాదని వైయస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ తలశిల రఘురాం స్పష్టం చేశారు. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని, జగన్‌ని ఉద్దేశించి ఏబీ వెంకటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు ఆయన కుల జాడ్యానికి నిదర్శనమని తలశిల రఘురాం వెల్లడించారు. ఏబీ వెంకటేశ్వరరావు వెంటనే జగన్ కి క్షమాపణ చెప్పాలని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన తలశిల రఘురాం డిమాండ్ చేశారు.

చంద్రబాబు ఆదేశాలతోనే ఏబీ వెంకటేశ్వరరావు చౌకబారు చిల్లర వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వ్యక్తి కృష్ణా జిల్లాలో పుట్టినందుకు బాధ పడుతున్నాం. మాజీ సీఎం జగన్‌పై రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు వ్యాఖ్యలను మా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఏబీవీ చదువుకున్న వ్యక్తిలా, ఉన్నత పోలీస్ ఉద్యోగం చేసిన ఐపీఎస్ అధికారిలా కాకుండా, గేదెలు కాసుకునే వాడిలా కులోన్మాదంతో మాట్లాడారు. అవి ఆయన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తున్నాయి.

పుచ్చలపల్లి సుందరయ్య, కాకాణి వెంటకరత్నం వంటి మహనీయులు పుట్టిన కృష్ణా జిల్లాలో ఏబీవీ లాంటి వ్యక్తి పుట్టడం మేము అవమానంగా భావిస్తున్నాం. కమ్మ కులం మొత్తం ఒకేతాటిపై నిలబడి జగన్‌ని ఓడించాలని ఏబీవీ సెలవిస్తున్నాడు. మరి కేవలం కమ్మ కులస్తులు ఓటేస్తేనే చంద్రబాబు సీఎం అయ్యారా?. ఆ విషయాన్ని ఏబీవీ గుర్తుంచుకోవాలి.

మూడు ప్రధాన పార్టీలు ఏకమైనా జగన్ నేతృత్వంలో ఒంటరిగా పోటీ చేసిన వైయస్సార్‌సీపీ 40 శాతం ఓట్లు సాధించిన విషయాన్ని ఏబీవీ మర్చిపోయినట్లున్నారు. అందుకే ఎన్ని కుయుక్తులు పన్నినా ఆయనకు కులాన్ని ఆపాదించలేరు. జగన్ ఐదేళ్ల పాలనలో కులం, మతం, ప్రాంతం, వర్గం, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేశారు.

అలా రాష్ట్రాభివృద్ధి కోసం పని చేసి, ప్రజల మన్ననలు అందుకున్నారు కాబట్టే అంత మంది ఏకమైనా 40 శాతం ఓట్లతో ప్రజలు ఆయన్ను ఆశీర్వదించారు. ఒక కులాన్ని వర్గ శతృవుగా చూడొద్దని పవన్‌కళ్యాణ్ చెబుతుంటారు. ఇప్పుడు ఏబీవీ వ్యాఖ్యలపై ఆయన స్పందించాలి. లేని పక్షంలో ఆయన కూడా కులవాదాన్ని సమర్థిస్తున్నారని మిగతా కులాలు భావించాల్సి ఉంటుంది.

సోషల్ మీడియాలో చిన్నచిన్న పోస్టులకే కేసులు పెట్టిన ప్రభుత్వం దీనిపై ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలి. అలాగే, మా నాయకుడు జగన్‌పై వ్యాఖ్యలకు ఏబీ వెంకటేశ్వరరావు వెంటనే క్షమాపణలు చెప్పాలని మేం డిమాండ్ చేస్తున్నాం.

### ఎవరెలాంటి వారో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు: ఏబీ ట్వీట్

తనపై వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ చేసిన ఆరోపణలపై ఏబీ వెంకటేశ్వరరావు ఎక్స్ వేదికగా స్పందించారు. చాలా సుతిమెత్తిగా చురకలు అంటిస్తూ.. సమాధానం చె ప్పలేని మీరు, ఈ అంశంలో పవన్‌ను తీసుకురావడం బట్టే మీ చిల్లర బుద్ధులు అర్థమవుతున్నాయని ట్వీట్ చేశారు.

ఎవరెలాంటి వారో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు. ముక్కలు ముక్కలు కాదు. నా మాటల వీడియో మొత్తం మీ ఛానల్ లో ప్రసారం చెయ్యండి. ప్రజలు ఏమంటారో వినండి. పవన్ కళ్యాణ్ గారిని ఇందులోకి లాగడానికి ప్రయత్నించడమే మీ బుద్ధుల్ని బయటపెడుతున్నది. మీకు మీరు కితాబు ఇచ్చుకోవడం కాదు, ప్రజలను అడగండి. మీరన్న మాటలు, మీరు చేసిన పనులు రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరచిపోరు.






## 2030నాటికి $ 1.6 ట్రిలియన్లను అధిగమించనున్న ఎఐ మార్కెట్

- అంతర్జాతీయంగా ఎఐతోపాటు డాటాసెంటర్లకూ డిమాండ్
- భారతదేశంలో $64.4 బిలియన్లకు చేరిన జిసిసి ఆదాయం
- విశాఖపట్నంలో ఎన్విడియా సహకారంతో ఎఐ యూనివర్సిటీ
- భవిష్యత్ ఎఐపై రౌండ్ టేబల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్

**దావోస్:** పెరుగుతున్న ఎఐ మార్కెట్‌కు అనుగుణంగా ఎఐ డాటా సెంటర్లకు కూడా రాబోయే రోజుల్లో డిమాండ్ పెరగనుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. 2030 నాటికి గ్లోబల్ ఎఐ మార్కెట్ 1.6 ట్రిలియన్లకు, 2032కు 2.74 ట్రిలియన్లకు చేరనుందని అంటూ మెకన్సీ అండ్ గార్టర్ నివేదికను ప్రస్తావించారు. షేపింగ్ ద ఫ్యూచర్ నెక్ట్స్ జెన్ ఎఐ - ఇన్నొవేషన్ హబ్, డాటా ఫ్యాక్టరీ అండ్ ఎఐ యూనివర్సిటీ అనే అంశంపై దావోస్ బెల్వడేర్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు.

ఈ సమావేశంలో ఎన్విడియా గ్లోబల్ హెడ్ ఆఫ్ ఎఐ నేషన్స్ శిల్పా కొల్హాట్కర్ (వర్చువల్ గా హాజరు), హార్వర్డ్ యూనివర్సిటీ గ్రోత్ ల్యాబ్ విభాగం డైరక్టర్ రిచర్డో హస్మన్, యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ ఇండస్ట్రియల్ ఎఐ ప్రొఫెసర్ అండ్ డైరక్టర్ జె లీ, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ సైబర్ సెక్యూరిటీ ప్రొఫెసర్ సాదీ క్రీజ్ హాజరుకాగా, ఎన్ డిటివి ప్రాఫిట్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ నీరజ్ షా సంధానకర్తగా వ్యవహరించారు.

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2030నాటికి గ్లోబల్ డాటా సెంటర్స్ డిమాండ్ సగటున 19 నుంచి 22శాతంతో 219 గిగావాట్లకు ఉండొవచ్చని తెలిపారు. డాటా సెంటర్ల మార్కెట్ లో 40శాతం వాటాతో నార్త్ అమెరికా (1000 డాటా సెంటర్లు) ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ప్రస్తుతం 1మిలియన్ ఎఐ వృత్తినిపుణుల కొరత ఉందని తెలిపారు. తాజా నివేదికల ప్రకారం బెంగుళూరులోని సిలికాన్ వ్యాలీ ప్రపంచంలో టాప్ ఇన్నొవేషన్ హబ్ గా ఉందని చెప్పారు.

ఎఐలో అగ్రగామిగా నిలవాలన్న లక్ష్యంతో భారత్ ముందుకెళ్తోందని మంత్రి లోకేష్ తెలిపారు. జాతీయ ఎఐ వ్యూహానికి అనుగుణంగా ఆర్థిక వృద్ధి, సామాజికాభివృద్ధి కార్యక్రమాల కోసం ఎఐని ఉపయోగించాలన్న లక్ష్యంతో భారత్ పనిచేస్తోంది. భారతదేశ ఆరోగ్య సంరక్షణ, ఫైనాన్స్, వ్యవసాయంతో సహా విభిన్న రంగాల్లో 1600కు పై ప్రస్తుతం ఎఐ స్టార్టప్‌లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

రాబోయే రోజుల్లో మరో నాలుగు మిలియన్ ఐటి నిపుణులతో ఎఐలో అధునాతన ఆవిష్కరణలు రానున్నాయి. గవర్నమెంట్ ఎఐ రెడీనెస్ ఇండెక్స్ 2024లో భారత్ ప్రపంచ వ్యాప్తంగా 46వస్థానంలో ఉంది. ప్రపంచంలో అత్యధికంగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జిసిసి) 1800 భారత్ లోనే ఉన్నాయి. 2024లో భారతదేశ జిసిసి ఆదాయం %వి%64.6 బిలియన్లకు చేరినట్లు నాస్కామ్ నివేదిక వెల్లడిస్తోంది. భారతదేశ జిసిసి మార్కెట్ 2030 నాటికి %వి%100 బిలియన్లకు చేరి, దీనిద్వారా 2.5 మిలియన్ల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని అంచనా. దేశంలో 57శాతం సంస్థలు ఎఐని వినియోగిస్తున్నాయి, రాబోయే రెండేళ్లలో ఎఐ వినియోగం మరో 25శాతం పెరిగే అవకాశం ఉంది.

అమరావతిని AI సిటీ ఆఫ్ ఇండియాగా మార్చాలని విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావిస్తున్నారు. విశాఖనగరంలో AI విశ్వవిద్యాలయాన్ని కూడా అభివృద్ధి చేయబోతున్నాం. ఇందుకు సంబంధించి మేము NVIDIAతో ఎంఓయు కుదుర్చుకునే పనిలో ఉన్నాం. ఈ విశ్వవిద్యాలయం పరిశోధన దృష్టిని సంభావితం చేయడంలో మాకు సహాయపడుతుంది. ఎపిలో వరల్డ్ క్లాస్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థలతో మేం టచ్ లో ఉన్నాం. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ లను రప్పించడంలో మా ముఖ్యమంత్రికి విజయవంతమైన చరిత్ర ఉంది.

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌కి ఐఎస్‌బి తెచ్చిన విధానం చంద్రబాబు గారి సామర్థ్యానికి గొప్ప ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం 2వేలకు పైగా గుర్తింపు పొందిన రిజిస్టర్డ్ స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. దేశంలో అతిపెద్ద టాలెంట్ పూల్ కలిగి ఈఓడిబి స్టేట్ ర్యాంకింగ్స్ లో నిలకడగా




టాప్ అచీవర్ గా ఎపి గుర్తింపు పొందింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న ఎఐ & ఎంఎల్‌లో యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాం. భవిష్యత్తులో విద్యార్థుల్లో ఎఐ నైపుణ్యాలను పెంపొందించడానికి 7నుంచి 9వతరగతి వరకు పాఠశాల పాఠ్యాంశాల్లో ఎఐని ప్రవేశపెట్టబోతున్నాం.

పింఛనుదారుల గుర్తింపు, పెన్షన్ల పంపిణీ కోసం AI ఆధారిత రియల్ టైమ్ బెనిఫిషియరీ ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నాం. వ్యవసాయ రంగంలో ఎఐని వినియోగించి ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన టెక్ట్స్ మెసేజ్‌లు పంపడం ద్వారా పంట ఉత్పాదకత పెంపుదలకు చర్యలు చేపడుతున్నాం. ఆంధ్రపదేశ్ అత్యాధునిక ఎఐ కటింగ్ ఎడ్జ్ సొల్యూషన్స్ రూపొందించడమేగాక... భవిష్యత్తులో ఎఐ ఆధారిత ఆవిష్కరణలను కొనసాగించేందుకు దీర్ఘకాల వ్యూహాన్ని అమలు చేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.



## సైఫ్ ఇంత త్వరగా కోలుకోవడం సాధ్యమేనా?

- సర్జరీ తర్వాత సైఫ్‌కు అంత ఫిట్‌నెస్ ఎక్కడిది?
- సైఫ్ బాడీ లాంగ్వేజ్‌పై అనుమానం
- ఐదు రోజుల్లోనే అంత ఫిట్‌గా, కాన్ఫిడెంట్‌గా ఎలా నడిచారు?
- శివసేన నేత సంజయ్ నిరుపమ్ అనుమానం

**ముంబయి:** దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాలీవుడ్ నటుడు సైఫ్ అత్యంత వేగంగా రికవరీ అవ్వడంపై శివసేన నేత సంజయ్ నిరుపమ్ అనుమానం వ్యక్తం చేశారు. కత్తిపోట్లకు గురైన సైఫ్... లీలావతి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఐదు రోజుల తర్వాత మంగళవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆ సమయంలో ఆయన హుషారుగా నడుచుకుంటూ ఇంట్లోకి వెళ్లిపోయారు.

ఇదే విషయమై సంజయ్ నిరుపమ్ అనుమానం వ్యక్తం చేశారు. "సైఫ్‌కు ఆరు కత్తిగాట్లు, 3 లోతైన గాయాలయ్యాయి. 2.5 అంగుళాల కత్తి అతనికి గుచ్చుకుంది. అతనికి డాక్టర్లు సర్జరీ చేశారు. కానీ ఐదు రోజుల తరువాత ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన సైఫ్, ఏమీ పట్టనట్లు హుషారుగా నడుస్తూ కనిపించాడు. ఇంత త్వరగా కోలుకోవడం సాధ్యమేనా? గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ సైఫ్ ఐదు రోజుల్లోనే అంత ఫిట్‌గా, కాన్ఫిడెంట్‌గా ఎలా నడిచారు. సైఫ్ బాడీ లాంగ్వేజ్‌పై అనుమానం వస్తోందని " అనుమానం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

- తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న కంట్రోల్ ఎస్

**దావోస్:** తెలంగాణలో అత్యాధునిక AI డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా ఈ ఒప్పందం కుదిరింది. అర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ




రూ. 10,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం పెరుగుఉందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటు తెలంగాణలో ఐటీ సేవల ప్రమాణాలు మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం గర్వంగా ఉందన్నారు. సంతోషం వ్యక్తం చేశారు.

## హెూం మంత్రి సొంత జిల్లాలోనే మహిళా భద్రత శూన్యం

- కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు
- మైనర్ బాలికలపైనా వరుస దాడులు ఆందోళనకరం
- భీమిలిలో మైనర్ బాలికలపై దారుణ అత్యాచారం
- మహిళలపై దాడుల్లో 80 శాతం మద్యం మత్తులో జరిగినవే
- రాష్ట్రంలో 50వేలకు పైగా బెల్ట్‌షాప్‌లు నడుస్తున్నాయి
- హెూం మంత్రి సొంత జిల్లాలోనే విచ్చలవిడిగా గంజాయి
- సీఎం నివాసం ఉంటున్న జిల్లాలోనే కొకైన్ లభించింది
- ఇలాంటి దారుణ పరిస్థితుల్లో మహిళల భద్రత ఎలా?
- విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ, వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి

**విశాఖపట్నం:** కూటమి ప్రభుత్వంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఎమ్మెల్సీ, వైయస్ఆర్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని వైయస్సార్‌సీపీ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె, హెూం మంత్రి సొంత జిల్లా భీమిలి నియోజకవర్గంలో ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు, బెల్ట్ షాప్‌లు, గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాల లభ్యతతో అసాంఘిక శక్తులు మహిళలపై దాడులకు తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

భీమిలి నియోజకవర్గంలో దివ్యాంగురాలైన ఒక మైనర్ బాలికపైన మద్యం తాగిన దుండగుడు అత్యాచారం చేశాడు. అలాగే మరో మైనర్ బాలికను కారులో బలవంతంగా తీసుకువెళ్ళి దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక వ్యక్తి మద్యం మత్తులో వీరంగం సృష్టించి అక్కడ పని చేస్తున్న మహిళలపై దౌర్జన్యం చేశాడు. కర్నూలు జిల్లా కోడుమూరు మండల ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన స్కూల్ లో చదువుతున్న విద్యార్థినులపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. కేవలం రోజుల వ్యవధిలోనే ఇటువంటి దారుణాలు జరుగుతూ ఉంటే, ఒక మహిళ హెూం మంత్రిగా ఉండి కూడా వీటిని నివారించడంలో విఫలమయ్యారు. మహిళల రక్షణ కోసం ఎటువంటి ప్రత్యేక చర్యలు లేవు.

మద్యం ఏరులై పారుతోంది. 50వేలకు పైగా బెల్ట్‌షాప్‌లు రాష్ట్రంలోని



మారుమూల గ్రామాల్లో కూడా వెలిశాయి. ఇటీవల సంక్రాంతి పండుగ సంబరాల్లో ఇష్టారాజ్యంగా బెల్ట్‌షాప్‌లు నిర్వహించినా ప్రభుత్వం పట్టించకోలేదు. ఎనీటైం మద్యం లభించే గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఈ మద్యం మత్తులో మందుబాబులు పట్టపగలే మహిళలపై దాడులకు పాల్పడుతున్నారు. ఇప్పటి వరకు నమోదైన జాతరలో ఎనభై శాతం మద్యం మత్తులో జరిగినవే.

గంజాయిని వంద రోజుల్లో అరికడతామని చెప్పిన హెూం మంత్రి తాను నివాసం ఉంటున్న విశాఖపట్నంలో ఉన్న కేజీహెచ్ లోనూ, విశాఖ జైలు ఆవరణలోనూ గంజాయిని పండిస్తుంటే ఏం చేస్తున్నారు? సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గంలోనూ గంజాయి సాగు జరుగుతోంది. హెూం మంత్రి సొంత నియోజకవర్గం మీదుగా గంజాయి రవాణా జరుగుతోంది. సాక్షాత్తు స్పీకర్ చెప్పిన మాటల ప్రకారం విశాఖ కేంద్రంగా గంజాయి సాగు, రవాణా జరుగుతోంది. రాష్ట్రంలో అసమర్థమైన పాలన జరుగుతోంది. మహిళా రక్షణపై నిత్యం హెూం మంత్రి ప్రకటనలు చేస్తూనే ఉన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపుంజులతో ఫోటోలు దిగడం, పోలీసుల పహారాలో కోడిపందాలు, బెల్ట్‌షాపల్ నిర్వాహణ కొనసాగించారు. హెూం మంత్రినే స్వయంగా అలా చేస్తే ఇక అసాంఘిక శక్తులకు పట్టపగాలు ఉంటాయా? మరోవైపు ముఖ్యమంత్రి నివాసం ఉంటున్న జిల్లాలోనే రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి కొకైన్ వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ఇలాంటి పరిస్థితి ఉంటే మహిళల గౌరవానికి రక్షణ లేదు.

యలమంచిలి ఏటికొప్పాకలో నాలుగేళ్ళ బాలికపై లైంగిక దాడి జరిగితే రాష్ట్ర హెూం మంత్రి ఏమైనా స్పందించారా? మీ పక్క నియోజకవర్గం యలమంచిలిలో రాంబిల్లి గ్రామంలో ఒక యువతిని సురేష్ అనే నిందితుడు కత్తితో పొడిచి చంపేశాడు. ఈ సంఘటన జరిగి ఆరు నెలలు అయినా, నేటికీ హెూంమంత్రి ఆ కుటుంబాన్ని పరామర్శించిన దాఖలాలు లేవు. ఆ కుటుంబానికి ఎటువంటి సాయం అందించలేదు.

ఎంతసేపు రాజకీయాలు చేయడం, ఇసుక, మద్యం ఆదాయాన్ని పంచుకోవడం, సీఎం, డిప్యూటీ సీఎం అంటూ పదవులను పంచు కోవడం పైనే శ్రద్ధ కనపరుస్తున్నారు. మద్యం, మాదక ద్రవ్యాల కారణంగానే మహిళలపై దాడులు జరుగుతున్నాయి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, జనవరి 2025 ||

## కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు

◆ బట్టలూడదీస్తానంటూ పోలీసులకు వార్నింగ్

**కావలి:** మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కావలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల బోగోలు మండలం కోళ్లదిన్నెలో జరిగిన ఓ కార్యక్రమంలో కాకాణి మాట్లాడుతూ, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై కోళ్లదిన్నెకు చెందిన ప్రసన్న పోలీసులను ఆశ్రయించారు. పోలీసులపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు.

తొందర్లోనే వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు మీరు ఎక్కడున్నా తీసుకొచ్చి బట్టలూడదీస్తానంటూ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ నేతలు, కార్యకర్తలను కూడా వదలబోమని హెచ్చరించారు.



కాకాణి వ్యాఖ్యలపై టీడీపీ నేత వంటేరు ప్రసన్న, కావలి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## ఏపీలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటు చేయండి

◆ డీపీ వరల్డ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

◆ పోర్టులను పరిశీలించాల్సిందిగా సూచన

**దావోస్, జనవరి 22:** ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకు రావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్టాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. దావోస్‌లో




జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మూడో రోజు డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో ముఖ్యమంత్రి ఈ మేరకు చర్చలు జరిపారు.

భారతదేశంలో డీపీ వరల్డ్‌కు 5 కంటైనర్ టెర్మినల్స్ ఉన్నప్పటికీ ఏపీలో ఇప్పటివరకు ఒక్కటీ లేదని, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. దీనిపై ఆలోచన చేయాలని రిజ్వాన్ సుమూర్‌ను ముఖ్యమంత్రి కోరారు. అలాగే రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న సీ పోర్టుల్లోనూ, ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్‌పైనా పెట్టుబడులు పెట్టేందుకు ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

డీపీ వరల్డ్ 40కి పైగా దేశాల్లో 82 మెరైన్, ఇన్‌ల్యాండ్ టెర్మినల్స్ నిర్వహిస్తోంది. గ్లోబల్ కంటైనర్ ట్రాఫిక్‌లో దాదపు 10 శాతం మార్కెట్ డీపీ వరల్డ్ సొంతం. డీపీ వరల్డ్ రాష్ట్రానికి వస్తే రాష్ట్రం నుంచి అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధికి దోహద పడుతుంది.

## కుంభమేళాలో ప్రసాదం వడ్డించిన ఎంపీ సుధామూర్తి

ప్రయాగ్ రాజ్ కుంభమేళాలో భక్తులకు ఎంపీ సుధామూర్తి మహా ప్రసాదాన్ని వడ్డించారు. మూడురోజుల పర్యటన నిమిత్తం ఆమె ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. ఆ తర్వాత స్థానిక



ఇస్కాన్ క్యాంప్‌ను సందర్శించి భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించారు. సుధామూర్తి తొలుత ఇస్కాన్ వంటశాలకు వెళ్లి అక్కడి వాలంటీర్లతో మాట్లాడారు. మెషీన్లతో భోజన తయారీని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కౌంటర్ వద్ద నిలబడి కుంభమేళాకు వచ్చిన భక్తులకు చపాతి, భోజనం వడ్డించారు.



**మహా కుంభమేళా నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య సహా 54 మంది రాష్ట్ర మంత్రులు త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచవ్యాప్తంగా భక్తకోటి తరలి వస్తోంది. 45 రోజుల పాటు జరగనున్న ఈ కుంభమేళాలో ప్రతిరోజు కోటి మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మంత్రులతో కలిసి సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఈరోజు పుణ్యస్నానాలు ఆచరించారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక హారతి ఇచ్చారు.**

## మేనల్లుడిపై అత్త అత్యాచారం!

◆ పోలీసులకు బాధితుడి తల్లి ఫిర్యాదు

◆ నిందితురాలి అరెస్టు

**పశ్చిమ బెంగాల్:** ఉత్తర 24 పరగణా జిల్లాలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. మైనర్ మేనల్లుడిపై అత్యాచారం చేసిన 28 ఏళ్ల మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. తన మైనర్ మేనల్లుడితో నిత్యం అసభ్యంగా ప్రవర్తించేదని పోలీసులు పేర్కొన్నారు.



అంతేకాకుండా ఇదంతా వీడియోలు తీసి అతడిని, బ్లాక్ మెయిల్ చేసేదని పోలీసులు తెలిపారు. చివరికి ఆ బాలుడు జరిగినదంతా తన తల్లికి చెప్పడంతో ఈ ఘటన బయటపడింది.

# విద్యా వికాసమే లక్ష్యంగా లోకేష్ ప్రక్షాళన

అసమర్థుడు ఆదర్శాలు వల్లే వేస్తే,కార్యసాధకుడు పటిష్ట వ్యూహంతో ముందుకు వెళతారు. విద్యా వికాసమే లక్ష్యంగా విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయబోతున్నారు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్. జగన్ రెడ్డి జమానా లో అన్ని విధాలుగా భ్రష్టు పట్టిన ఉన్నత విద్యను పూర్తి స్థాయిలో ప్రక్షాళించాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్ష. భావితరాలకు భవిష్యత్ కల్పిస్తూ.. వీలైనంత వేగంగా ఉన్నత విద్యా వ్యవస్థను తీర్చి దిద్ది, విద్యా వికాసానికి బాటలు వేసి ఉన్నత విద్య మళ్ళీ వెలుగులీనే విధంగా చర్యలు చేపట్ట బోతున్నారు లోకేష్.

అబ్బురంగా చెప్పడం కాదు. నిబ్బరమైన నిజం. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు రావడానికి శ్రీకారం చుట్టారు. స్టాన్ ఫోర్డ్ లో చదువుకున్న లోకేశ్ కు విద్యావ్యవస్థలో ప్రమాణాలు పెంచి, గ్రామీణ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అవకాశం రావడం అభినందనీయం. యువగళం పాదయాత్రలో కేజీ నుండి పీజీ వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు లోకేష్. గతంలో పంచాయతీ శాఖా మంత్రిగా ఎల్ ఈ డీ బల్బులు ఏర్పాటు,సిమెంట్ రోడ్లు నిర్మాణంతో గ్రామాల రూపు రేఖలు మార్చారు.

ఐటి మంత్రిగా రాష్ట్రంలో ఐటి కంపెనీలు ఏర్పాటు కృషి చేశారు. ఐటి అభివృద్ధి పై దృష్టి పెట్టడంతో ఆంధ్రప్రదేశ్ సాంకేతిక శోభతో అలరారింది.ఇప్పుడు ఐటి ,విద్యా శాఖా మంత్రిగా విద్యా వ్యవస్థ సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రం లో విద్యా రంగానికి మహర్దశ పట్టనుంది. ఉన్నత విద్యాశాఖ అధికారులతో సమీక్షించి ఉన్నత విద్యా వ్యవస్థను ఏడాదిలోపు పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామని, కళాశాలలు, యూనివర్సిటీల్లో చేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై




ఉన్నత విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడేలా కరికులమ్‌ను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ఇంజనీరింగ్ నాలుగేళ్లు చదివినా రాని ఉద్యోగం, అమీర్‌పేట్‌లో నాలుగు నెలల శిక్షణతో ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇకపై ఇతరత్రా శిక్షణలు అవసరం లేకుండా, కేవలం చదువుతోనే ఉద్యోగాలు వచ్చేలా కాలేజీల్లో తగిన శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిం చాలని అధికారులకు సూచించారు. క్రమశిక్షణ, నిజాయితీతో పనిచేసి విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని అధికారులను కోరారు.

ఉన్నత విద్యలో మార్పులు తెచ్చి, యూనివర్సిటీల ర్యాంకింగ్స్ పెంచాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, కళాశాలల్లోనే శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని, ఈజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉంచాలని, ఉన్నత విద్యకు సంబంధించిన ఆస్తుల విభజనపై నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. యూనివర్సిటీల ర్యాంకింగ్‌లు పడిపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. టీచర్లకు బోధనేతర పనులు, అనవసరమైన యాప్‌ల భారాన్ని తగ్గించి.. పూర్తి స్థాయిలో భోధన పైనే దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోనున్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేసి విద్యా ప్రమాణాలు పెంచి యువత భవిష్యత్ బాటలు వేయాలన్న మంత్రి లోకేష్ ప్రయత్నం నెరవేరాలని కోరుకుందాం.

**- నీరుకొండ ప్రసాద్**


## సిఆర్‌డిఎ పరిధిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయండి

◆ ఎయిరిండియా సిఇఓ క్యాంప్ బెల్ విల్సన్‌తో మంత్రి లోకేష్ భేటీ

**దావోస్:** ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరక్టర్, సిఇఓ క్యాంప్ బెల్ విల్సన్ తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఏడు ఆపరేషనల్ ఎయిర్ పోర్టుల ద్వారా ఈ ఏడాది 52.51లక్షల ప్యాసింజర్ ట్రాఫిక్ సాధించింది. విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రాంతీయ MRO (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాల్) హబ్‌ను ఏర్పాటు చేయండి.

ఈ సదుపాయం కల్పించడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడమేగాక ఎయిరిండియా కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. ప్రతిపాదిత హబ్ తో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం లభిస్తుంది. విమానయానరంగంలో ఆంధ్రప్రదేశ్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. సిఆర్ డిఎ పరిధిలో దుబాయ్ తరహాలో 3వేల నుంచి 5వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుచేయండి.

ఇక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేస్తే గ్లోబల్ యావియేషన్ లో కీలకపాత్ర వహించడమేగాక ఎపికి అంతర్జాతీయ ట్రాఫిక్, పెట్టుబడులు లభిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో పైలట్లు/ స్టీవార్డెస్/ టెక్నికల్ టీం కోసం శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయండి. గవర్నమెంట్ ఏవియేషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (GATI) అంచనా ప్రకారం భారతదేశంలో రాబోయే 10 సంవత్సరాలలో 20వేల మంది పైలట్లను తయారు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ఉన్న పైలట్‌లకు ఉపశమనం కలిగించేలా పైలట్లను తయారు చేసేం దుకు ఆంధ్రప్రదేశ్‌లో ఫ్లయింగ్ స్కూల్స్ నెలకొల్పాలని మంత్రి లోకేష్



కోరారు.

ఎయిరిండియా ఎండి క్యాంప్ బెల్ విల్సన్ మాట్లాడుతూ.. ఎయిరిండియా ఇప్పటికే దేశంలోని ప్రధాననగరాల్లో ఆపరేషనల్ హబ్స్ కలిగి ఉంది. మరికొన్ని ఇతర నగరాల్లో ఎంఆర్ఓ (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాల్) హబ్ లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఆపరేషనల్ ఎఫిషియన్సీ పెంచడానికి ఇటీవల బెంగుళూరులో ఎంఆర్ఓ ఫెసిలిటీని ప్రారంభించాం.

ఎయిరిండియా ఫ్లీట్ అప్ గ్రేడేషన్, అధునిక విమానాలను పరిచయం చేసే ప్రణాళికలు, గ్లోబల్ ఉనికిని బలోపేతం చేయడానికి మౌలిక సదుపాయాలు, సాంకేతికతపై పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తులపై డైరక్టర్ల బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## భూక్యా చంటి కుటుంబంపై దాడి చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును అరెస్ట్ చేయాలి

◆ గోపాలపురంలో వైయస్ఆర్ సీపీ మహిళా నేత భూక్యా చంటి కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ఆర్ సీపీ నేతలు

◆ మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున

**తిరువూరు:** గిరిజన కుటుంబంపై దాడికి పాల్పడిన అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును తక్షణం అరెస్ట్ చేయాలని వైయస్ఆర్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే దాడితో మనస్థానం చెంది ఆత్మహత్యాయత్నం చేసిన వైయస్ఆర్ సీపీ వార్డు సభ్యురాలు భూక్యా చంటిని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, పార్టీ నేతలు దేవినేని అవినాష్, నల్లగట్ల స్వామిదాసు, రాయన భాగ్యలక్ష్మిలతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా భూక్యా చంటి కుటుంబానికి వైయస్ఆర్ సీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం మేరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు పార్టీ ప్రతినిధి బృందం గోపాలపురంలోని భూక్యాం చంటి కుటుంబాన్ని పరామర్శించింది. తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అరాచకం సృష్టిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం పూర్తిగా అపహాస్యం పాలవుతోంది. రాజ్యాంగ విలువలకు పూర్తిగా తూట్లు పొడిచేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది. భూక్యా చంటిపై దాడి దీనికి నిదర్శనం. వారి కుటుంబానికి సంబంధించిన ఉమ్మడి ఆస్తిని భాగాలుగా విభజించుకునే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు జోక్యం చేసుకోవడం, ఆ కుటుంబంలోని వారిపై



బూటుకాలితో తన్ని దాడి చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఈ దాడి వల్ల భూక్యా చంటి మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితిని కల్పించారు. ఇటువంటి అరాచకాలు చేసే ఎమ్మెల్యే కొలికపూడి పరిపా లనలో ఏ రకంగా భాగస్వామిగా ఉండటానికి అర్హుడని ప్రశ్నిస్తున్నాం. దీనికి కొలికపూడి బాధ్యత వహించాలి. తక్షణం ఆయనపై చట్టపరంగా చర్య తీసుకోవాలి.

తిరువూరులో టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్నాడని వైయస్ఆర్ సీపీ ఎన్టీఆర్ విజయవాడ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ విమర్శించారు. సంక్రాంతికి ముందు ఒక ప్రైవేటు స్థలం వివాదంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు జోక్యం చేసుకుని గోపాలపురం గ్రామంలోని వైయస్ఆర్సీపీ వార్డు సభ్యురాలు భూక్యా చంటి, ఆమె భర్త కృష్ణ, వారి కుమారులపై ప్రత్యక్షంగా దాడిచేసి గాయపరిచిన ఘటనపై తక్షణం చర్యలు తీసుకోవాలి. బాధ్యతయుతమైన ఎమ్మెల్యే స్థానంలో ఉన్న నేత ఇటువంటి దాడులకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఉంటుందా?

**వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం వనికుంటలో అగ్ని బాధితులను బుధవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పరామర్శించారు. శివశక్తి ఫౌండేషన్ తరపున బాధితులకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు వంట సామగ్రి, నిత్యావసర సరకులు అందించారు.**





## అయినా అమెరికా వెళ్లాలా?

◆ ఇకనైనా అమెరికాపై మోజును భారతీయులు తగ్గించుకుంటారా?

**(ఏ.బాబు)**

వైట్ హౌస్‌లోకి అడుగు పెట్టగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ లో బాగా చర్చల్లోకి వచ్చిన ఆర్డర్.. పుట్టుకతో వచ్చే పౌరసత్వ హక్కును మార్చేయడం. ఖచ్చితంగా అమెరికన్లకు పుట్టిన వారికే అమెరికా పౌరసత్వం వస్తుంది. ఇక గ్రీన్ కార్డు ద్వారా వచ్చే పౌరసత్వాలే ఫైనల్. వాటికి ఉన్న కోటా.. దరఖాస్తులతో పోలిస్తే వందేళ్లకు కూడా అవకాశం దక్కని వారు ఉంటారు.

ప్రపంచంలో ఏ దేశంలో అయినా తమ దేశంలో, తమ దేశ పౌరులకు పుట్టిన పిల్లలకే పౌరసత్వం ఇస్తారు. కానీ అమెరికాలో వందేళ్ల క్రితం ఎవరికి పుట్టినా అమెరికాలో పుడితే పౌరసత్వం ఇచ్చేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. దీని వల్ల వలసదారుల పిల్లలు, పౌరసత్వం లేని వాళ్లు, కాన్పు కోసం అమెరికా వెళ్లిన వాళ్లకు పుట్టిన పిల్లలకూ అమెరికా పౌరసత్వం వచ్చేది. ఇలా అమెరికా పౌరులుగా మారిన జనాభా చాలా మంది ఉంటారు. పిల్లలు అమెరికన్.. తల్లిదండ్రులు మాత్రం వీసాల మీద ఉండేవారు లక్షల్లోనే ఉంటారు. ఇప్పుడు అలాంటి అవకాశాలు లేకుండా పోతున్నాయి.

భారతీయులు అమెరికా మోజుపడటానికి.. అక్కడే ఉద్యోగం, పిల్లల్ని కనడానికి ప్రాధాన్యం ఇచ్చేది అక్కడ సెటిలైపోవడానికే. అందులో సందేహం లేదు. సొంత ప్రాంతానికి చుట్టపు చూపుగా వస్తారు కానీ.. అమెరికను వదిలేందుకు ఇష్టపడరు. కానీ ఇప్పుడు ఎప్పటికీ అక్కడ పరాయివారుగానే ఉండాల్సి ఇస్తుందన్న భావన వచ్చిన తర్వాత ఎక్కువ మంది ఆసక్తి చూపించకపోవచ్చు.

ఎప్పటికైనా ఇండియా తిరిగి రావాలన్న భావనతో.. కొంత మంది అదేదో ఇక్కడే చూసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చే చాన్స్ ఉంది. ట్రంప్ పౌరసత్వ మార్పుల వల్ల అమెరికాకు మేలు జరుగుతుందో.. ఇండియన్స్‌కు చేటు జరుగుతుందో కానీ.. బారత్ నుంచి మేధో వలస మాత్రం తగ్గే చాన్సులు ఉన్నాయి.



## అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల నిధుల విడుదల

◆ హడ్కో అంగీకారం

**ముంబయి:** అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల నిధుల విడుదలకు హడ్కో అంగీకారం తెలిపింది. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం హడ్కో గతంలోనే రూ.11 వేల కోట్లు కేటాయించింది. దీనిపై గత అక్టోబరులోనే మంత్రి నారాయణ హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్టతో సమావేశమై నిధుల విడుదలపై చర్చించారు. హడ్కో నుంచి రుణం విడుదలకు ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, నిధుల వినియోగం తీరుతెన్నులను మంత్రి నారాయణ హడ్కో సీఎండీకి వివరించారు.

ఈ నేపథ్యంలో, తాజాగా ముంబయిలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిధుల విడుదలకు ఆమోదం లభించింది. హడ్కో నిర్ణయంతో రాజధాని పనులు వేగవంతం అవుతాయని, అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల నిధుల కోసం హడ్కోతో సంప్రదింపులు జరిపామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, జనవరి 2025

## ఆరోగ్యం, విద్య, ఆవిష్కరణలకే మా ప్రాధాన్యత

- సహకరించాలని బీఎంజీఎఫ్‌కు వినతి
- బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

దావోస్, జనవరి 22 : ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు మూడోరోజు బిల్ గేట్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి పలు అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని ఈ కేంద్రం ప్రజలకు అధునాతన ఆరోగ్య సదుపాయాలు అందిస్తుందని చెప్పారు.

### ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సలహా కోరిన సీఎం

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ కోసం బిల్ గేట్స్‌ను సలహాదారుల మండలిలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. బిల్ మిలిందా



గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డ్‌లు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. అంతర్జాతీయ ఆవిష్కరణలను స్థానికంగా వినియోగించుకునేలా సాయం అందించాలని కోరారు. బిల్ గేట్స్ ఫౌండేషన్‌కు దక్షిణాది రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్‌ను ముఖద్వారంగా చేసుకునేలా సహకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

### బీఎంజీఎఫ్ భాగస్వామ్యానికి ఎదురుచూస్తున్నా

చాలా రోజుల తర్వాత బిల్ గేట్స్‌ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడంలోనూ, ఆవిష్కరణలపై దృష్టిపెట్టడంలో గేట్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. ఆరోగ్యం, ఆర్టిఫిషియల్



ఇంటిలిజెన్స్ ఇన్నోవేషన్‌పై పరస్పరం సహకరించుకోవడానికి గల అవకాశాలను ఇరువురం చర్చించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పురోగతిలో బీఎంజీఎఫ్ భాగస్వామి కావాలని... ఇందుకోసం ఎదురుచూస్తున్నట్టు తెలిపారు.

### హిందుస్థాన్ యూనిలీవర్‌కు ఆహ్వానం

ప్రపంచవ్యాప్యంగా వినియోగ వస్తువులు విక్రయించే యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్. భారత్‌లో హిందుస్థాన్ యూనిలీవర్ పేరుతో విక్రయాలు జరుపుతోంది. భారత్‌లో డిమాండ్‌కు అనుగుణంగా మరింతగా విస్తరించాలని చూస్తోంది.

ఇందులో భాగంగా ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అలాగే బ్యూటీ పోర్ట్ ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా వుంటుందని విల్లెం ఉజ్జెన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినయోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు.

### సెన్మట్ సీఈవోతో భేటీ

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాను సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ - స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్ధించారు.





## మహాబోధి ఆలయంలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ దంపతుల పూజలు

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సతీమణి పద్మావతి.. ఉప సభాపతి కె. రఘు రామ కృష్ణంరాజు, సతీమణి బీహార్ రాష్ట్రంలోని ప్రసిద్ధ బోధ్ గయా ప్రాంతాన్ని సందర్శించారు. ప్రపంచప్రసిద్ధ మహాబోధి ఆలయం ప్రాంగణంలో పర్యటించి, దైవిక ఆధ్యాత్మిక అనుభూతి పొందారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడు బోధి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శాంతి, ఆనందం కలిగించే ఆధ్యాత్మికతను అనుభవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మహాబోధి ఆలయం వంటి ప్రదేశాలు భారత దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నాయి. ఇక్కడి వాతావరణం మనసుకు అమితానందాన్ని







మహాబోధి ఆలయం బుద్ధిజం చరిత్రలో అత్యంత ప్రధానమైన ప్రదేశంగా భావించబడుతుంది. ఈ ప్రాంతంలోనే భగవంతుడు బుద్ధుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందారు. ఈ వృక్షం బుద్ధిజం ఉద్భవానికి చిహ్నంగా నిలుస్తోంది. మహాబోధి ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందింది.

అందిస్తుంద"ని తెలిపారు. బోధివృక్షం కింద కొన్ని క్షణాలు గడిపి శాంతియుతమైన ధ్యానాన్ని అనుభవించారు. మహాబోధి ఆలయం ప్రాముఖ్యతను గురించి తెలుసుకుంటూ ఆధ్యాత్మిక చింతనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ కూడా ఉన్నారు.

## బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బీఆర్ఎస్ కోవర్ట్

- కేటీఆర్ ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి లో చికిత్స చేయించుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి ఇంకా ఆట మొదలు పెట్టలేదు
- కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

హైదరాబాద్:సీఎం రేవంత్ రెడ్డిపైన కేటీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి కి పాలన చేతకావడం లేదన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్న. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ ను ప్రజలు ప్రతిపక్షానికి పరిమితం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గుండు సున్నా చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించి బీఆర్ఎస్ ను మూడో స్థానానికి పరిమితం చేశారు.



హైదరాబాద్ కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం. మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెట్రో ను నగరం నలువైపులా విస్తరిస్తున్నాం.జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కేసీఆర్ కుటుంబం విమర్శలు చేస్తోంది. కేసీఆర్ కుటుంబం క్రిమినల్స్ తరహాలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. ప్రజలు మరిచిపోతారన్న భయంతోనే బీఆర్ఎస్ మీడియాలో హడావిడి చేస్తోంది.

ఫార్ములా ఈ రేస్ కేసులో విచారణతో కేటీఆర్‌కు మతిభ్రమించినట్లుంది. కేటీఆర్ ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి లో చికిత్స చేయించుకోవాలి. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ నడిరోడ్డుపై హత్యలు జరిగాయి. పాతబస్తీలో నెల రోజుల పాటు కర్ఫ్యూ పెట్టిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిది. హైదరాబాద్‌లో డ్రగ్స్ కల్చర్ తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి కేటీఆర్ కుట్ర చేస్తున్నాడు. ఈ కుట్రలపై పోలీసులు నిఘా పెట్టాలని కోరుతున్న.

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బీఆర్ఎస్ కోవర్ట్. గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ కు కమిషన్లు ఎలా తీసుకోవాలో తెలుసు. అవినీతి చేస్తున్నాడని దళితుడైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పైన బట్ట కాల్చి మీదేస్తున్నారు. ఈటెల రాజేందర్ అసహనంగా ఉన్నారు. రియల్టర్లపైన వీధి రౌడీలా ఈటల రాజేందర్ వ్యవహరించారు.సమస్య ఉంటే ఈటెల రాజేందర్ చట్టపరంగా ఫిర్యాదు చేయాలి.

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయం. ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కోసమే కేటీఆర్ హడావిడి చేస్తున్నాడు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారనే భయం బీఆర్ఎస్ కు పట్టుకుంది. ఎవరి ఇంట్లో కేటీఆర్ సమావేశం పెట్టాడో ఆ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో ఒక్క ఎమ్మెల్యే కూడా ఉండడు. పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇస్తే కాంగ్రెస్‌లో చేరడానికి అంతా సిద్ధంగా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంకా ఆట మొదలు పెట్టలేదు. జీహెచ్ఎంసీ మేయర్ పైన బీఆర్ఎస్ అవిశ్వాసం పెడితే ఏం జరుగుతుందో మీరే చూస్తారు.




## రెండో రోజు రాష్ట్రంలో విజయవంతంగా గ్రామసభలు

- గ్రామ సభల్లో పాల్గొన్న పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు
- రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 60 శాతం గ్రామ,వార్డు సభలు విజయవంతగా పూర్తి

హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలు విజయవంతంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. నేటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం గ్రామ/ వార్డు సభలు, 9844 గ్రామాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ గ్రామ సభలలో ఆ నాలుగు పథకాలకు సంబంధించి ఇప్పటి వరకు 10 లక్షల 9 వేల 131 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26వ తేదీ న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల పథకాలను లాంఛనంగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు గాను గ్రామాలలో, పట్టణ ప్రాంతాలోని వార్డులలో సభలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఈ సభలలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ దరఖాస్తులను అధికారులకు అందచేస్తున్నారు. జనవరి 21 నుండి 24 వరకు కొనసాగే



ఈ గ్రామ సభలలో భాగంగా రెండోవ రోజు బుధవారం 3608 గ్రామ సభలు, 1055 వార్డు సభలు మొత్తం కలపి 4663 గ్రామ/వార్డు సభలు విజయవంతంగా జరిగాయి. రాష్ట్రంలోని రూరల్ ఏరియాలలో 12,914 గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో 3484 వార్డ్ సభలు, మొత్తం 16,398 గ్రామ, వార్డు సభలు నిర్వహించాల్సి ఉన్నది.

నేడు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రాష్ట్ర మంత్రులు గ్రామ సభల్లో పాల్గొన్నారు. రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలలో పాల్గొన్నారు.

జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన గ్రామ సభలలో పాల్గొన్నారు. వీరితోపాటు, పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు ఈ గ్రామ సభలకు హాజరయ్యారు.

## కాంగ్రెస్‌లో రాహుల్ వర్సెస్ ఖర్గే

(వెంకటేశ్వర్లు)

కాంగ్రెస్‌లో అంతర్గతంగా భారీ కలకలం రేగినట్టు తెలుస్తోంది. ఇద్దరు కీలక నాయకుల మధ్య వివాదాలు తారస్థాయికి చేరుకున్నట్టు జాతీయ మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే - పార్లమెంటులో విపక్ష నాయకుడు



రాహుల్ గాంధీ మధ్య గత రెండు మాసాలుగా పొరపొచ్చాలు చోటు చేసుకున్నాయని వార్తలు వస్తున్న మాట వాస్తవమే.

ఇప్పుడు ఈ వివాదాలు తీవ్రస్థాయికి చేరుకున్నట్టు సమాచారం. దీనికి ప్రధానంగా నాలుగు కారణాలు కనిపిస్తున్నాయని జాతీయ మీడియా చెబుతోంది. ఇండియా కూటమి పటాపంచలు అయ్యే పరిస్థితి రావడం. తనకు చెప్పకుండానే కీలక విషయాల్లో రాహుల్ వేలు పెట్టడంపై ఖర్గే అసహనంతో ఉండడం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మిత్ర పక్షం ఆప్‌ను రాహుల్ కార్నర్ చేయడం. ఖర్గే పార్టీని ముందుకు నడిపించలేక పోతున్నారన్న వాదన రాహుల్ కూటమిలో ఉండడం.

ఈ నాలుగు కారణాల్లో రెండు రెండు మాసాల నుంచి చర్చల్లోనే ఉన్నాయి. అయితే.. తాజాగా ఢిల్లీ ఎన్నికల విషయంలో రాహుల్ తనకు చెప్పకుండానే ఒంటరి పోరుకు ప్రకటన చేయడంపై ఖర్గే ఆవేదనతో రగిలిపోతున్నారన్నది పార్టీ వర్గాలు సైతం చెబుతున్నాయి. ఢిల్లీ ఎన్నికల్లో కొద్దో గొప్పో సీట్లు తీసుకుని ఆప్‌తో చెలిమి చేయడం ద్వారా.. బీజేపీకి అవకాశం లేకుండా చేయాలని ఖర్గే వాదన. అయితే.. ఈ విషయంలో పంతానికి పోయిన రాహుల్.. సొంతగానే పోటీకి రెడీ అయ్యారు. కానీ, ప్రస్తుతం ఓటు చీలితే, అది బీజేపీకి లాభించి కుదిరితే అధికారంలోకి వచ్చినా రావొచ్చన్న చర్చ సాగుతోంది.

ఈ వ్యవహారాన్నే ఖర్గే తప్పుబడుతున్నారు. ఇక, మరో కీలక విషయం. కూటమి పార్టీలను సరైన దారిలో నడిపించకపోవడం. ఈ విషయంలో రాహులదే తప్పన్నట్టుగా.. ఖర్గే, కాదు.. అంతా ఖర్గేనే చేస్తున్నారని రాహుల్ బృందం చెబుతున్నాయి. ఎలా చూసుకున్నా.. ఇప్పుడు ఇండియా కూటమి విచ్చిన్నం దిశగా అయితే అడుగులు వేస్తోంది. దీనికి కారణంపై మీరంటే మీరంటూ.. ఖర్గే, రాహుల్ బృందాలు విమర్శలు చేసుకుంటున్నాయి. అయితే.. ప్రస్తుతం ఇవేవీ అంత బహిరంగంగా బయట పడడం లేదు. రేపు ఢిల్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. వచ్చే పరిణామాలను విశ్లేషించుకుని ఖర్గే రిటైర్మెంట్ తీసుకునే అవకాశం ఉందని జాతీయ మీడియా వ్యాఖ్యానించడం గమనార్హం.

## భవిష్యత్ మనదే

- అన్ని వర్గాలలో ఈ ప్రభుత్వం పై అసంతృప్తి
- సత్తుపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సమావేశం



హైదరాబాద్: గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును దగ్గర నుంచి గమనిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు ఏమిటో నిన్నటి గ్రామసభలను చూస్తే తెలుస్తోంది. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీ లపై నిలదీస్తున్నారు. గ్రామ సభలకు వేసిన టెంట్లను కూడా ప్రజలు కోపం తో పీకేస్తున్నారు.

సత్తుపల్లి లో సండ్ర వెంకట వీరయ్య ,ఖమ్మం లో పువ్వాడ అజయ్ ఓడిపోవడంతో ఆ నియోజక వర్గ ప్రజలు ప్రజలు ఎంతో కోల్పోయారు. గ్రామాలు ,పట్టణాల్లో కేసీఆర్ హాయం లో జరిగినన్నీ పనులు గతం లో ఎపుడూ జరగలేదు. మున్సిపాలిటీ కి 50 లక్షలు కేటాయిస్తే గొప్ప అనుకునే పరిస్థితి ఉండేది ..కేసీఆర్ హయం లో ఆ పరిస్థితి మారి పల్లెలు ,పట్టణాల్లో అభివృద్ధి జరిగింది.

భవిష్యత్ మనదే. అన్ని వర్గాలలో ఈ ప్రభుత్వం పై అసంతృప్తి ఉంది. సత్తుపల్లి లో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండానే. మళ్ళీ కేసీఆర్ ను సీఎం ను చేసుకునే దాకా విశ్రమించకుండా పోరాడుదాం. ఉమ్మడి ఖమ్మం లో మళ్ళీ బీ ఆర్ ఎస్ విజయకేతనం ఎగరేస్తుంది. సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు 23 మంది బీ ఆర్ ఎస్ నుంచి గెలిస్తే ,17 మంది ఇంకా పార్టీ లోనే కొనసాగుతుండటం పార్టీ పట్ల వారికున్న విధేయత కు నిదర్శనం.

రైతుల సమస్యల పై అధ్యయన కమిటీ వేశాము. రానున్న రోజుల్లో ప్రజావ్యతిరేక ప్రభుత్వం పై మరింత గట్టిగా పోరాడదాం. త్వరలోనే సత్తుపల్లి నేతలతో కేసీఆర్ సమావేశమవుతారు.

## పద్మారావుకు బీఆర్ఎస్ నేతల పరామర్శ

- పజ్జన్న ఇంటికి కేటీఆర్, తలసాని, వద్దిరాజు

సికింద్రాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను పలువురు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఉత్తరాఖండ్ పర్యటనకు వెళ్లిన ఆయన అస్వస్థతకు గురై చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపాన ఉన్న గౌడ్ నివాసానికి వెళ్లి ఆయన్ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,వీ.శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,మాజీ ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ సలీం తదితర ప్రముఖులు పద్మారావును పరామర్శించారు.




డిజిటల్ న్యూస్ పేపర్

బుధవారం 22, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు




కన్నా లక్ష్మీనారాయణ - మాజీ మంత్రివర్యులు,
సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, జనవరి 2025 ||



# వినుకొండ-గుంటూరు మధ్య 4 వరుసల హైవే



**గుంటూరు, మహానాడు:** అనంతపురం నుంచి గుంటూరు వరకు ఉన్న జాతీయరహదారి-544 డిలో రెండు కీలక ప్యాకేజీలను నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. బుగ్గ-గిద్దలూరు మధ్య 135 కి.మీ, వినుకొండ-గుంటూరు మధ్య 84.80 కి.మీ కలిపి మొత్తం 219,80 కి.మీ (దాదాపు 220 కి.మీ.) విస్తరణ పనుల్లో రెండు ఎలైన్మెంట్లకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) ఎలైన్ మెంట్ అప్రూవల్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటి నిర్మాణానికి మొత్తం రూ.5,417 కోట్లు జాతీయ రహ దారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఎఐ) వెచ్చించ నుంది. రెండు ప్యాకేజీల్లో 21 చోట్ల బైపాస్ లు నిర్మిం చేందుకు అనుమతించింది. వినుకొండ-గుంటూరు ప్యాకేజీలో రహదారి.. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో పేరేచర్ల సమీపంలో కలిసేలా నిర్ణయం తీసుకున్నారు.

# హైదరాబాద్‌లో హెచ్సీఎల్ కొత్త టెక్ సెంటర్

**దావోస్:** ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్సీఎల్ హైదరాబాద్ లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, హెచ్సీఎల్ టెక్




గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్‌తో చర్చలు జరిపారు.

హెచ్సీఎల్ కొత్త సెంటర్లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది. దీంతో దాదాపు 5,000 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి.

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు, ఐటీలో ప్రతిభా వంతులైన నిపుణులతో ఇప్పటికే హెచ్సీఎల్ గ్లోబల్ నెట్ వర్క్ సెంటర్ గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని హెచ్సీఎల్ టెక్ సీఈవో విజయకుమార్ అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో హెచ్సీఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్‌గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు.

స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్‌లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాలని హెచ్సీఎల్ టెక్ ప్రతినిధులను కోరారు. ప్రభుత్వం తరఫున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. 2007 నుంచే హెచ్సీఎల్ హైదరాబాద్ నుంచి ప్రపంచ వ్యాప్తంగా తమ క్లయింట్లకు సేవలను అందిస్తోంది. కొత్త కేంద్రంతో హైదరాబాద్ లో హెచ్సీఎల్ మొత్తం అయిదు సెంటర్లను విస్తరించనుంది.

# రేవంత్ దేవుళ్లనే మోసం చేశారు.. ప్రజలు ఆయనకు ఓ లెక్కా?

- మళ్ళీ పథకాలను వాయిదా వేసే కుట్ర
- గాల్లో తిరుగుతూ గాలి నాయకులుగా మారారు
- సీఎం, మంత్రుల తీరుతో అధికారులు బలిపశువులు
- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ,బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నేత వై.సతీష్ రెడ్డి



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లనే మోసం చేశారు ..ప్రజలు ఆయనకు ఓ లెక్కా ? గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ,అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. ప్రజా పాలన కాదు ప్రజా వ్యతిరేక పాలన అని గ్రామసభలు రుజువు చేస్తున్నాయి. గ్యారంటీల పై ప్రజలు చీవాట్లు పెడుతున్నారు. ఎన్ని సార్లు బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసినా ప్రభుత్వం తన పద్ధతి మార్చుకోవడం లేదు.

సీఎం మంత్రుల తీరుతో అధికారులు బలిపశువులు అవుతున్నారు. ఏ ఒక్క మంత్రి అయినా నిన్న గ్రామ సభల్లో పాల్గొని ప్రజల సమస్యలు విన్నారా ? ప్రభుత్వానికి సీరియస్నెస్ లేదు ..పాలనను గాలి కొదిలేశారు.

..సీఎం మంత్రులు రాజభోగాల్లో మునిగి తేలుతున్నారు ..గాల్లో చక్కర్లు కొడుతున్నారు. గాల్లో తిరుగుతూ గాలి నాయకులుగా మారారు. గాల్లో తిరిగే వారికి గ్రౌండ్ రియాలిటీస్ ఏం తెలుస్తాయి?

సీఎం విదేశాల్లో ...మంత్రులు రాహుల్ గాంధీ చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ఇంత నీచమైన పాలన ఎపుడూ చూడలేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామ సభల్లో ఎవ్వరూ సరైన సమాధానం చెప్పడం లేదు. జనవరి 26 నుంచి అమలయ్యే నాలుగు పథకాలకు నలభై వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని కొత్త లెక్కలు చెబుతున్నారు. మళ్ళీ పథకాలను వాయిదాను వేసే కుట్ర జరుగుతోంది. ఎన్ని సార్లు వాయిదాలు వేస్తారు ?

కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్ రూమ్ లకు ఇందిరమ్మ ఇండ్లు అని నామకరణ చేస్తే బీ ఆర్ ఎస్ సహించదు. చేతనైతే కొత్తగా ఇండ్లు కట్టి వాటికి ఏ పేరైనా పెట్టుకోండి. ఇప్పటికే కట్టిన ఇండ్లను లబ్దిదారులకు మంజూరు చేయాలి.

గ్రేటర్ హైదరాబాద్ సమస్యల పై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో చర్చించాం. కే టీ ఆర్ మాకు దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్ ,రంగారెడ్డి జిల్లాల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. 40 శాతం వీధి దీపాలు వెలగడం లేదు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఒక్కరు కూడా మంత్రి వర్గం లో లేరు. లూటీ చేయడానికి తప్ప కాంగ్రెస్ నేతలు దేనికి పనికి రారు. రాబోయే రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ సమస్యలపై ఉద్యమిస్తాం.

కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు వర్తింపజేస్తామని అధికార పార్టీ నేతలు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు.

# రేవంత్ .. కోడలికి 2500.. అత్తకు 4000 పెన్షన్ ఏమైపాయె?

- 5 లక్షల ఫీజ్ కార్డు ఏమైంది?
- స్కూటీలు ఏమైపాయె?
- 4000 నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తవని అడగండి
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**వేల్పూర్:** ప్రజాపాలన గ్రామ సభలను రెండు రోజులుగా గమనిస్తుంటే ఈ గ్రామ సభలు బోగస్ సభల ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఈ ప్రజా పాలన గ్రామ సభల పేరిట ప్రజలను మోసం చేస్తున్నది. రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడు 6 గ్యారంటీలు - 420 హామీలు 100 రోజుల్లో ఇస్తా అని, గద్దెనెక్కి చెప్పింది ఇవ్వమంటే అప్లికేషన్ పేరిట ప్రజలను జిరాక్స్ సెంటర్‌లకు, మీ సేవ సెంటర్‌లకు, మండలాఫీసుల చుట్టుతా సంవత్సరం పాటు తిప్పుకుంటు ఒక్క హామీ సక్రమంగా నెరవేర్చుటం లేదు.

ఒకసారి మండల ఆఫీసుల్లో అప్లికేషన్‌లు ఇవ్వమన్నాడు, రెండవ సారి ప్రజాపాలన కార్యక్రమంలో అప్లికేషన్‌లు ఇవ్వమన్నాడు, మూడవ సారి ఇంటింటి సర్వేలో చెప్పుమన్నాడు, తీరా సంవత్సరం గడిచినాక మళ్ళీ నాల్గవసారి గ్రామ సభలల్లో అప్లికేషన్లు ఇవ్వమంటున్నాడు. సంవత్సరం పొడుత ఇచ్చిన అప్లికేషన్ లో ఎటుపోయినయి? ఎక్కడ పడేశారు? సర్పంచు, MPTCల ఎన్నికలొస్తున్నాయ్.. ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ గ్రామ సభల డ్రామా, ఈ ఎన్నికల అయిపోయినంక గ్రామ సభల్లో ఇచ్చిన అప్లికేషన్లు కూడా పడేస్తారా ? అని ప్రశ్నించారు. ఈ గ్రామ సభలు పేరుకే పెడుతున్నారని మీ కాంగ్రెస్ పార్టీనాగర్ కర్నూల్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెప్పినోళ్ళకే ఇండ్లు,రేషన్ కార్డు లు ఇస్తే ... ఈ గ్రామ సభలెందుకు ? అధికారుల సర్వే లెందుకు ?

రెండు రోజులుగా చూస్తున్నాం..అనేక గ్రామాల్లో లబ్ధిదారులు వారి పేర్లు లిస్ట్‌లో లేకపోతే.. అధికారులను నిలదీస్తున్నరు. మీరు కూడా అడగండి.. మీకు తోడుగా మా గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉంటారు. భయపడకండి

ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని ఈ గ్రామ సభల్లో అధికారులను అడగండి.ఎగ్గొట్టిన వానాకాలం రైతు బంధు ను ఇవ్వాలని ఎండాకాలం పంటకు 12000 వేలు కాదు 15000 రైతు భరోసా ఇవ్వాలని. కోడలికి 2500..అత్తకు 4000 పెన్షన్ ఏమయిందని ఈ గ్రామ సభలో అడగండి.తులం బంగారం ఏమయిందని అడగండి.

5 లక్షల ఫీజ్ కార్డు ఏమయిందని.. స్కూటీలు ఏమయినవి అని... 4000 నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తవని అడగండి. ఈ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ సునీల్ కుమార్ గారికి సూచిస్తున్నా. 10 ఏండ్ల నుండి నా మీద ఏడుస్తున్నవు. ఇప్పటికైనా నా మీద ఏడుపు ఆపి.. మీరు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాబట్టి. ముఖ్యమంత్రి తో బాల్కొండ నియోజకవర్గంలోని 31000 మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయించు.

మీడియా సమావేశంలో బద్దం ప్రవీణ్ రెడ్డి,నాగధర్ రెడ్డి,దేవేందర్, దోన్ కంటి నర్సయ్య,చౌట్పల్లి రవి,ఆర్మూర్ మహేష్,డొల్ల రాజేశ్వర్, pacs చైర్మన్‌లు మోహన్ రెడ్డి, రాజేశ్వర్,సామ మహిపాల్,రేగుళ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్టర్ల కోసమే మూసి - గోదావరి అనుసంధాన ప్రాజెక్టు

- కొండపోచమ్మ నుంచి మూసి అనుసంధానం చేసే ఆస్కారం ఉన్నప్పుడు ఈ కొత్త ప్రాజెక్టు ఎందుకు?
- డబ్బును ఢిల్లీకి పంపించే ప్రణాళిక
- యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**భువనగిరి:** మా పార్టీ కార్యాలయాలపైకి, ఇళ్లపైకి వస్తామంటే భయపడే ప్రసక్తే లేదు. 60 లక్షల మంది సైనికులు ఉన్న కుటుంబం బిఆర్ఎస్ పార్టీ.60 లక్షల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు తలుచుకుంటే తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి ఉండదు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులు... జాగ్రత్తగా ఉండండి.

ఇంకోసారి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి చూసినా పార్టీ కార్యకర్తలు ఊరుకోరు. రౌడీ మూకలను వేసుకొని పార్టీ కార్యాలయాలపై దాడి చేసే దరిద్రపు సంస్కృతి కాదు మాది. మాటలతో, విజ్ఞతతో, నిబద్ధతతో ప్రజల కోసం పోరాటం చేసే సంస్కృతి మాది. మూసి మురికిమయం కావడానికి కారకులు ఎవరో ప్రజలు గుర్తించాలి. పారిశ్రామిక వ్యర్థాలు మూసిలో కలుస్తుంటే 60 ఏళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ఏం చేసింది ?

మూసీ నదిని ప్రక్షాళించడానికి కేసీఆర్ సంకల్పించారు. అందులో భాగంగానే ఎస్టీపీలను ఏర్పాటు చేయడమే కాకుండా గోదావరి నదితో అనుసంధానం చేయాలనుకున్నారు. మూసిలో మురుగునీటి



శుద్ధి కోసం 31 ఎస్టీపీలను కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మూసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారు.

మూసిని కాంగ్రెస్ నాయకులు ఏటీఎంగా తయారు చేసుకోవాలని చూస్తున్నారు. హైదరాబాదుకు దగ్గరలో ఉన్న కొండపోచమ్మ సాగర్ ను వదిలేసి, దూరంగా ఉన్న మల్లన్న సాగర్ నుంచి మూసి - గోదావరి అనుసంధానం చేస్తామని ప్రభుత్వం అనడం సరికాదు. కేవలం కాంట్రాక్టర్ల కోసమే ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. అందుకే అనుసంధాన ప్రాజెక్టు వేయండి రూ 7500 కోట్లకు పెంచారు.

రూ. 7500 కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది. కొండపోచమ్మ నుంచి మూసి అనుసంధానం చేసే ఆస్కారం ఉన్నప్పుడు ఈ కొత్త ప్రాజెక్టు ఎందుకు? నల్లగొండ జిల్లాకు చెందిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలి.

మూసీ ప్రక్షాళనకు అయ్యే వ్యయం 50 వేల కోట్లు అని ఒకసారి, లక్ష కోట్లు అని మరొకసారి, లక్షన్నర కోట్లు అని ఇంకోసారి సీఎం చెబుతున్నారు. మూసిని ఏటీఎంగా మార్చుకొని... వచ్చే డబ్బును ఢిల్లీకి పంపించే ప్రణాళిక వేసుకున్న సీఎం. యాదాద్రిలో కేసీఆర్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలి. ఫ్లోరైడ్ ని నిర్మూలించిన ఘనత కేసీఆర్ ది. అనేక సంవత్సరాలు రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు ఒక వాటర్ ప్లాంట్ పెట్టిన పాపాన పోలేదు.









# ఉద్యోగం ఇప్పిస్తానని రూ.16 లక్షలు తీసుకున్న జోగి రమేష్ అనుచరుడు

- గ్రీవెన్స్‌లో గోడు వెళ్లబోసుకున్న బాధితులు
- అర్జీలు స్వీకరించిన న్యాయం జరిగేలా చూస్తామని నేతల హామీ


**మంగళగిరి:** కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం ఉత్తర చిరువోలు లంక గ్రామానికి చెందిన ఉప్పాల అనిల్ కుమార్ బుధవారం తెలుగుదేశం పార్టీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో విజ్ఞప్తి చేస్తూ.. మాజీ మంత్రి జోగి రమేష్ కు అత్యంతత సన్నిహితుడైన మోర్ల మహిదర్ హౌసింగ్ డిపార్ట్ మెంట్ లో తనకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 16 లక్షల డబ్బులు తీసుకొని తనను మోసం చేశారని ఆరోపించారు.

తననే కాకుండా జోగి రమేష్ పేరు చెప్పుకొని చాలా మంది నిరుద్యోలను ఉద్యోగాల పేరుతో వంచించారని.. అతనిపై చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వలో పోలీసులను ఆశ్రయిస్తే కేసు తీసుకోలేదని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ బీటీ నాయుడులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఫాలోవర్ అభిమాని అయిన వర్రా సాగర్ రెడ్డి అనే వ్యక్తి తాను హెడీఎఫ్ సీ బ్యాంక్‌లో పనిచేస్తున్నానని చెప్పి తమకు బ్యాంక్‌లో లోన్ ఇప్పిస్తామని నమ్మించి.. ముందుగా ప్రాసెసింగ్ ఫీజు కట్టాలని చెప్పి తమను మోసం చేసి తమ బ్యాంక్ లోఉన్న మొత్తం డబ్బులను కొట్టేశారని.. అతనిపై చర్య తీసుకోని తమకు డబ్బులు ఇప్పించాలని గుంటూరుకు చెందిన గంజరపల్లి చిన్నయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఆరోపించారు.



- తమకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా తాను, తన కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి మీద కేసుపెడితే పోలీసులు విడేకుల కృష్ణారావుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని.. దాంతో అతను తమ ఇంటికి మనుషులను తీసుకు వచ్చి బెదిరిస్తున్నారని.. దయ చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలానికి చెందిన శ్రీలక్ష్మి అనే మహిళ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి ఫిర్యాదు చేశారు.
- తమ స్థలానికి పచ్చల సురేష్ అనే వ్యక్తి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలం చుట్టూ ఉన్న కంచెను కూల్చి ఇంటిని పడేశారని.. దీనిపై విచారించి అతనిపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా అమరావతి మండలం ధరణికోటకు చెందిన ఈదులమూడి దయమ్మ విజ్ఞప్తి చేశారు.
- భీమవరం కలెక్టర్ ఆఫీసులో పనిచేస్తున్న బి.నారాయణరెడ్డి అనే వ్యక్తి జాబ్ ఇప్పిస్తానని రూ. 9.50 లక్షలు తీసుకొని తనను మోసం చేశాడని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు రావాల్సిన డబ్బులు



ఇప్పించాలని గుంటూరు జిల్లా మంగళగిరి మండలం తాడేపల్లికి చెందిన కేవిస్ ప్రియ అనే మహిళ వేడుకుంది.

- పల్నాడు జిల్లా, అమరావతిలో తాము 2006లో రెండు సెంట్లు స్థలం కొనుగోలు చేసి అందులో రెకుల షేడ్ వేసి అద్దెకు ఇవ్వగా అద్దెకు తీసుకున్న అతను కొంత కాలం అద్దె సక్రమంగా చెల్లించి తరువాత అద్దె ఇవ్వకుండా ఇంటిని ఖాళీ చేయకుండా.. తమ ఇంటిని కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని.. షేక్ మస్తానవలిపై చర్యలు తీసుకొని ఇంటి ఖాళీ చేయించాల్సిందిగా బండారు సూర్యాదేవి అనే మహిళ నేతలకు విజ్ఞప్తి చేసింది.
- బాపట్ల జిల్లా వేమూరు మండలం చంపాడు గ్రామానికి చెందిన కేసాని సాంబశివరావు విజ్ఞప్తి చేస్తూ.. తమ వద్ద మొక్కజొన్న పంటను గవర్నమెంట్ టీచర్ చిన్నం సురేష్ అనే వ్యక్తి కొనుగోలు చేసి తమమ పంట డబ్బులు ఇవ్వమంటే ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా ఎగ్గొట్టేందుకు ఇబ్బంది పెడుతున్నాడని.. అతని నుండి డబ్బులు ఇప్పించాలని వారు వేడుకున్నారు.
- నెల్లూరు జిల్లా, వింజమూరుకు చెందిన వెంకట రమణయ్య ఫిర్యాదు చేస్తూ.. వైసీపీ నేతలు అక్రమంగా ప్రభుత్వం స్థలాన్ని ఆక్రమించుకొవడమే కాకుండా అందులో రూములు కట్టి అద్దెలకు ఇస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలని గతంలో ఫిర్యాదు చేస్తే కలెక్టర్ ఆ అక్రమ నిర్మాణాలను తొలగించాలని చెప్పినా నేటికి అధికారులు పట్టించుకోలదేని గ్రీవెన్స్ లో అర్జి ఇచ్చారు.
- విజయనగరం జిల్లా, భోగాపురం మండలం దివసపాలెం గ్రామానికి చెందిన ధర్మాల అప్పారావు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేతో తమ పూర్వికుల నుండి సంక్రమించిన భూమిని మరోకరి పేరుపైకి మార్చారని దాన్ని సరి చేసి తమ భూ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
07
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, జనవరి 2025 ||

## తెలుగుప్రజల గుండెల్లో టీడీపీ!

◆ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు, మహానాడు:** తెలుగు జాతి ఉన్నన్నాళ్లు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర మంత్రి గుంటూరు పశ్చిమ శాసన సభ్యురాలు గళ్ళా మాధవి, తూర్పు శాసన సభ్యుడు మొహమ్మద్ నసీర్ ల చేతుల మీదగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ పార్టీ శాశ్వత సభ్యత్వం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందని కార్యకర్తలను సొంత కుటుంబసభ్యుల్లా చూసే ఏకైక పార్టీ తెలుగుదేశమే అని అన్నారు. కార్యక్రమంలో మాజీ తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు కొమ్మినేని సాంబశివరావు. పార్టీ అర్బన్ ప్రధాన కార్యదర్శి ముత్తినేని



రాజేష్, జాగర్లమూడి శ్రీనివాస్, బందారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సురేశ్ కుమార్

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎస్.సురేశ్ కుమార్ బుధవారం రాష్ట్ర సచివాలయం రెండో భవనంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పలువురు సీనియర్ ఐఏఎస్



అధికారులను బదిలీ చేయగా ఐఅండ్ఐ ముఖ్య కార్యదర్శిగా ఉన్న సురేశ్ కుమార్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేయడంతో ఈమేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సురేశ్ కుమార్‌ను పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, సచివాలయ అధికారులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి

◆ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన తరుణంలో ఉన్నామని, ఈ క్రమంలో ఎవరు కలిసి వచ్చినా కలుపుకుని ముందుకు వెళ్తామని ప్రభుత్వ



చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పురపాలక సంఘంలో బుధవారం వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు జీవీ సమక్షంలో తెలుగుదేశం పార్టీ(టీడీపీ)లో చేరారు. జీవీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వినుకొండ పురపాలక సంఘంలో 32 వార్డులకుగాను వైసీపీ 28, టీడీపీ 4 గెలిచింది. శాసనసభ ఎన్నికలకు ముందు ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. ప్రస్తుతం ఐదుగురు కౌన్సిలర్లు టీడీపీలో చేరడంతో ఆ పార్టీ బలం 10కి చేరింది. 4, 11, 20, 21వ వార్డుల కౌన్సిలర్లు మహదేవ జమున ఇందుమతి, క్రిష్టం బ్రహ్మయ్య, నంది అంజలి, గర్రె శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పులిపాటి రామారావు, నంది నరసింహారావు, 2వ సచివాలయం మహిళా కన్వీనర్ లక్ష్మీ సామ్రాజ్యం, వైసీపీ బూత్ కన్వీనర్ గోళ్ల రాజులు, దొంతు ఆంజనేయులు, తదితరులు టీడీపీలో చేరారు.

## కూటమి పాలనలో పల్లెల అభివృద్ధి

### అధికారుల సమీక్షలో విప్, ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ, మహానాడు:** ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి నిత్యం శ్రమిస్తున్నారని, భారీగా నిధులు తెస్తున్నారని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. కాకానీ నగర్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ, విద్యుత్, ఆర్.డబ్ల్యుయస్, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడారు. వైసీపీ అరాచక పాలన వల్ల గాడి తప్పిన వ్యవస్థల్ని ఆరు నెలల్లో సీఎం చంద్రబాబు సరిదిద్దారని, వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టారని సౌమ్య తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం రోడ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, గ్రామాల మధ్య సరైన రోడ్లు లేక ఐదేళ్లుగా అవస్థలు పడుతున్నారని తెలిపారు. మరలా కూటమి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో రోడ్ల సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులు



సమన్వయంతో మెలగాలని పేర్కొన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తీసి ఇతర ప్రాంతాల్లో ఏర్పాట చేసేప్పుడు, మంచినీటి పైపులైన్ల నిర్మాణంలోనూ, ఆక్రమణలకు గురైన రహదారులను ఖాళీ చేయించే క్రమంలో పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు.

## కీర్తి, ప్రతిష్ఠగలది 'రాజమండ్రి బార్ అసోసియేషన్'

◆ మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, మహానాడు:** చారిత్రాత్మకమైన కేసులు, తీర్పులతో, అద్భుతంగా వాదించే ప్రతిభగల న్యాయవాదులతో దేశంలోనే ప్రత్యేకత ఉన్న అసోసియేషన్ గా రాజమండ్రి బార్ అసోసియేషన్ కు పేరుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం జిల్లా కోర్టు, బార్ అసోసియేషన్ బిల్డింగ్ లో బుధవారం ది రాజమండ్రి బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఘన సన్మానం




అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఎన్నికలకు కూడా ప్రత్యేకత ఉందని తెలుపుతూ సాధారణ ఎన్నికల మాదిరి ఇక్కడ ఎన్నికలు జరగడం విశేషమన్నారు. ఎంపీ పురందేశ్వరి, రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్, స్థానిక శాసన సభ్యులతో చర్చించి బార్ అసోసియేషన్ లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తమ వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తామని, కచ్చితమైన ఫలితం లభించే విధంగా కృషి చేస్తామన్నారు. వృత్తులు వేరు మినహాయించి మిగతా అంతా స్థానికంగా అందరం కలిసి నడిచిన నేపథ్యమని గత స్మృతులను మంత్రి గుర్తుచేస్తూ తమ అనుబంధమే సమస్యలు పరిష్కారానికి, సహకరించేందుకు దోహదపడుతుందన్నారు.

కలెక్టర్ తో చర్చించి ప్రత్యేకమైన శ్రద్ధతో బార్ అసోసియేషన్ భవన నిర్మాణం చేపడతామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) మీటింగ్ నిర్వహించేందుకు




చర్యలు తీసుకుంటామన్నారు. పోక్సో కోర్టు, ఇతరత్రా కోర్టుల అంశాన్నికేబినెట్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత సమస్యలు పరిష్కరించేందుకు సహకరిస్తానన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేసేందుకు ఏర్పాటయ్యే కమితో కలిసి ముందుకు సాగి నిరంతం పనిచేస్తామన్నారు.

### అఖండ గోదావరి ప్రాజెక్టుకు కట్టుబడి ఉన్నా...

ప్రత్యేక శ్రద్ధతో గోదావరి పరివాహక ప్రాంతాన్ని, రాజమహేంద్ర వరాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా చిరస్థాయిగా నిలిచే కార్యక్రమాలు చేస్తానన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాన్ని అందమైన దృశ్య కావ్యంగా చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరేంద్రనాథ్, కార్యదర్శి రమేష్, సీనియర్ అడ్వకేట్ లు కోన సుబ్బారావు, సీహెచ్ ప్రభాకర్, అడ్వకేట్లు, లాయర్లు,అసోసియేషన్ కార్యవర్గం, తదితరులు పాల్గొన్నారు.



## జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ముకేశ్ కుమార్ మీనా

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్), జీఏడీ సేవలు ముఖ్య కార్యదర్శిగా ముకేశ్ కుమార్ మీనా బుధవారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న మీనాను జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేయడంతో ఆయన ఈమేరకు బాధ్యతలు స్వీకరించారు. ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా కూడా ఆయన అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు జీఏడీ అధికారులు, పలువురు సచివాలయ అధికారులు, ఉద్యోగులు ముకేశ్ కుమార్ మీనాను కలిసి శుభా కాంక్షలు తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్

◆ వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, మహానాడు:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గార, శ్రీకాకుళం రూరల్ మండల ప్రజల నుంచి వినతుల స్వీకరణ



కార్యక్రమం ప్రజా గ్రీవెన్స్ బుధవారం నిర్వహించారు. ప్రజా దర్బార్ లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ళ కోసం, గ్రామాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణానికి అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయన్నారు. గ్రామాల్లో మంచినీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గార మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతపురంలో ఘనంగా 'డాకు మహారాజ్' విజయోత్సవ వేడుక

◆ ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రం 'డాకు మహారాజ్'

◆ చిత్ర విజయోత్సవ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ

వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్' చిత్రంతో మరో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు.

తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ సంచలన వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమా బాలకృష్ణ కెరీర్ లోనే అతి పెద్ద విజయంగా నిలిచింది.

ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం అనంతపురములో అభిమానుల సమక్షంలో డాకు మహారాజ్ విజయోత్సవ వేడుకను వైభవంగా నిర్వహించిన చిత్ర బృందం, ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ వేడుకలో బాలకృష్ణ స్వయంగా "గణ గణ గణ ఆంధ్ర తెలంగాణ" పాటను పాడి అభిమానుల్లో ఉత్సాహం నింపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

విజయోత్సవ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, "దేశానికి ఒక రాష్ట్రపతిని ఇచ్చింది రాయలసీమ. అభివక్త ఆంధ్రప్రదేశ్ కి ఆరుగురు ముఖ్యమంత్రులను ఇచ్చింది రాయలసీమ. తెలుగుజాతి కోసం పిడికిలి బిగించిన ఒక మహనీయుడిని గుండెల్లో పెట్టుకుంది రాయలసీమ. ఇది రాయలసీమ కాదు రాయల్ సీమ. డాకు మహారాజ్ చిత్రానికి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రతి సినిమాకి ఏదో కొత్తగా చూపించాలనే ఉద్దేశంతో ఎంతో రీసెర్చ్ చేస్తుంటాము.

డాకు మహారాజ్ కోసం కూడా ఎంతో రీసెర్చ్ చేశాము. ఆదిత్య 369 లో నేను పోషించిన కృష్ణదేవరాయ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాంటి గుర్తుండిపోయే పాత్రలు చేయాలనే ఆలోచన నుంచి డాకు మహారాజ్ పాత్ర పుట్టింది. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించింది. ఆ తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, ఇప్పుడు డాకు మహారాజ్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చాను.

ఈ సినిమాలు అభిమానులకు నచ్చడమే కాకుండా.. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు అందరూ సంతోషంగా ఉండేలా చేశాయి. నా తండ్రి, గురువు, దైవం నందమూరి తారక రామారావు గారు నాకు అభిమానుల రూపంలో ఇంతటి కుటుంబాన్ని ఇచ్చారు. ఆయన బిడ్డగా పుట్టడం నా జన్మజన్మల పుణ్యఫలం. నేను సినిమా కలెక్షన్స్ గురించి పట్టించుకోను. నా అభిమానులే నా ప్రచార కర్తలు.

వాళ్లకు తెలుసు.. నా రికార్డులన్నీ ఒరిజినల్ అని, నా కలెక్షన్స్ అన్నీ



ఒరిజినల్ అని, నా అవార్డ్స్ అన్నీ ఒరిజినల్ అని, నా రివార్డ్స్ అన్నీ ఒరిజినల్ అని. దర్శకుడు బాబీ ఎంతో ప్రతిభావంతుడు. నటీనటుల నుంచి హావభావాలు చక్కగా రాబట్టుకోగలిగాడు. థమన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సంగీతం హిట్ అయితే సగం సినిమా హిట్ అయినట్టే. ఎంతో బాధ్యతగా అద్భుతమైన సంగీతం అందించాడు. మా కెమెరామ్యాన్ విజయ్ కార్తీక్ గారి విజువల్స్ హాలీవుడ్ స్థాయిలో ఉన్నాయి. యుగంధర్ గారి వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉంది. రచయితలు మోహన్ కృష్ణ గారు, చక్రి, నందు, భాను కలిసి సన్నివేశాలు, సంభాషణలు గొప్పగా రాశారు.

డ్యాన్స్ మాస్టర్ శేఖర్ మాస్టర్ దబిడి దబిడి సాంగ్ అదరగొట్టారు. అఖండ నుంచి నాది, ప్రగ్యా జైస్వాల్ ప్రయాణం మొదలైంది. అందం, నటన కలబోసుకున్న నటి ప్రగ్యా. ఇక శ్రద్ధా శ్రీనాథ్ యాక్టింగ్ లో ఫైర్ బ్రాండ్. గీత రచయితలు అనంత్ శ్రీరామ్ గారు, కాసర్ల శ్యామ్ గారు అద్భుతమైన సాహిత్యం అందించారు. చిరస్థాయిగా నిలిచిపోయే సినిమాలు అరుదుగా ఉంటాయి. అలాంటి సినిమా డాకు మహారాజ్. మంచి సినిమాని ఆదరించి, ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు, అభిమానులకు మరోసారి కృత్జ్ఞతలు తెలుపుకుంటున్నాను." అన్నారు.

దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, "అనంతపురం ప్రజలు నాకు ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకాన్ని ఇచ్చారు. రాయలసీమ బాలకృష్ణ గారి అడ్డా. ఒక సమరసింహారెడ్డి, ఒక నరసింహనాయుడు ఇలాంటి సినిమాలు గుంటూరులో ఒక జాతర లాగా చూసిన కుర్రాణ్ణి నేను. ఒక దర్శకుడిగా సక్సెస్ మీట్ కి రావడం సంతోషంగా ఉంది. నేను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చాను. అయినప్పటికీ నేను సినిమాల్లోకి వెళ్తానంటే నన్ను ప్రోత్సహించిన నా తల్లిదండ్రులకు ముందుగా కృత్జ్ఞతలు. నేను చిరంజీవి గారి అభిమానిని అని చెప్పినా కూడా బాలకృష్ణ గారు నన్ను దర్శకుడిగా ఎంతో ప్రోత్సహించారు. ఆయనకు నిజాయితీగా ఉంటే ఇష్టం.

అబద్ధాలకు బాలకృష్ణ గారి దగ్గర చోటు లేదు. మా నాన్న గారు మరణించక ముందు నేను బాలకృష్ణ గారిని కలిసి ఉంటే మా నాన్న నాకు ఇంకా బాగా అర్థమయ్యేవారు అనిపిస్తుంది. మా నాన్నగారు కూడా ఇలాగే ప్యూర్ హార్ట్ తో ఉంటారు. ప్రేమైనా కోపమైనా అప్పుడే చూపిస్తారు. ఒకప్పుడు నాకు బాలకృష్ణ గారు ఎన్టీఆర్ గారి లాంటి గొప్ప వ్యక్తి కొడుకుగా తెలుసు, కోట్ల మంది అభిమానులకు దేవుడని తెలుసు, మాట ఇస్తే నిలబడతారని తెలుసు. కానీ దగ్గర నుంచి చూసాక బాలకృష్ణ గారిది ఎంత గొప్ప మనసో తెలిసింది.

సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే బాలకృష్ణ గారి అభిమానులు ఫోన్లు, మెసేజ్ లు చేసి మంచి సినిమా చేశారని మెచ్చుకున్నారు. నా డైరెక్షన్ టీంకి, రైటింగ్ టీంకి పేరుపేరునా కృత్జ్ఞతలు. విజయ్ కార్తీక్ గారు విజువల్స్ గురించి అందరూ గొప్పగా మాట్లాడుకుంటున్నారు. థమన్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. అవినాష్ కొల్లా గారి లాంటి గొప్ప ఆర్ట్ డైరెక్టర్ తో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ గారు కూడా ఈ సినిమా గురించి గొప్పగా మాట్లాడారని విన్నాను.

కావేరి, నందిని పాత్రలకు ప్రాణం పోసిన ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కి థాంక్స్. వేద అగర్వాల్ కి మంచి భవిష్యత్ ఉంది. నేను అభిమానిని కాదు, ఈ సినిమా తర్వాత బాలకృష్ణ గారికి ఫాలోవర్ ని అయిపోయాను. హీరోని అభిమానించే, దర్శకుడిని నమ్మే.. నిర్మాత నాగవంశీ గారి వల్లే ఈ సినిమా ఇంత గొప్పగా వచ్చింది. చినబాబు గారికి, త్రివిక్రమ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్ లో బాలకృష్ణ గారితో డాకు మహారాజ్ ని మించిన గొప్ప చిత్రం చేస్తానని మాట ఇస్తున్నాను." అన్నారు.

సంగీత దర్శకుడు థమన్ మాట్లాడుతూ, "బాలకృష్ణ గారి సినిమాకి సంగీతం చేయడం అనేది నాకు టెన్త్ ఎగ్జామ్ లా ఉంటుంది. ప్రతి సినిమాకి ఇంకా గొప్ప సంగీతం అందించాలనే కసితో పనిచేస్తున్నాను. బాలకృష్ణ గారిని చూస్తేనే ఎనర్జీ వచ్చేస్తుంది. ఆ ఉత్సాహంతోనే సంగీతం చేస్తున్నాను. బాలకృష్ణ గారు నాకు తండ్రి లాంటి వారు. నన్నెప్పుడు ఆశీర్వదిస్తూ ఉంటారు. దర్శకుడు బాబీ గారికి సంగీతం మీద మంచి పట్టు ఉంది. ఆయన విజిల్ చేస్తూ పాటను హమ్ చేశారంటే అది హిట్టే.

భైరవద్వీపం మా కుటుంబాన్ని ఆదుకున్న సినిమా. డ్రమ్స్ వాయిస్తూ రోజుకి 30 రూపాయలు తీసుకుంటూ బాలకృష్ణ గారి సినిమాతోనే నా సినీ ప్రయాణం మొదలైంది. అలాంటి నేను ఇప్పుడు బాలకృష్ణ గారి సినిమాలకు సంగీతం అందించడం అదృష్టంగా భావిస్తున్నాను. దర్శకుడు బాబీ ఎంతో కష్టపడ్డారు. ప్రతి సన్నివేశాన్ని ఇంకా గొప్పగా చేయడానికి ప్రయత్నించారు. సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ గారికి, త్రివిక్రమ్ గారికి, సాయి సౌజన్య గారికి నా స్పెషల్ థాంక్స్. డీఓపీ విజయ్ ఈ సినిమాకి బిగ్గెస్ట్ పిల్లర్ గా నిలిచారు. డీఓపీ విజయ్, ఎడిటర్లు నిరంజన్, రూబెన్ వల్లే ఇంత మంచి సంగీతం అందించడం సాధ్యమైంది. నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు బాబీ గారికి ధన్యవాదాలు." అన్నారు.

మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ, "చిన్నప్పటి నుంచి నేను అభిమానించిన హీరో బాలకృష్ణ గారు. అభిమానిగా ఈ వేదిక మీద మాట్లాడటం చాలా గర్వంగా ఉంది. బాలకృష్ణ గారంటే ఒక ఎనర్జీ. బంగారు బుల్లోడు సినిమాలో "అయినవాళ్లు బాలయ్య అంటారు, పరాయివాళ్ళు బాలకృష్ణ అంటారు" అని ఏ ముహూర్తాన ఆ డైలాగ్ చెప్పారో కానీ.. జై బాలయ్య అనేది తెలుగువారు ఎక్కడున్నా వినిపించే నినాదంగా మారిపోయింది. నా అభిమాన హీరో ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గం పక్కనే ఉన్న నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యేగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను.

ప్రజల గురించి అనుక్షణం ఆలోచించే వ్యక్తి బాలకృష్ణ గారు. స్వర్గంలో ఉన్న ఎన్టీఆర్ గారు కూడా గర్వపడేలా సినీ రంగంలో, రాజకీయ రంగంలో తండ్రికి తగ్గ తనయుడిగా బాలకృష్ణ గారు తనదైన ముద్ర వేశారు. దర్శకుడు బాబీ డాకు మహారాజ్ చిత్రాన్ని అద్భుతంగా రూపొందించారు. తమన్ అద్భుతమైన సంగీతం అందించి, నందమూరి అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ గారి శకం నడుస్తుంది. భవిష్యత్‌లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను." అన్నారు.

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, " బాలకృష్ణ గారు అంటే నాకు ఎంతో అభిమానం. ఆయన చిత్ర విజయోత్సవ వేడుక అనంతపురంలో జరగడం సంతోషంగా ఉంది." అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, జనవరి 2025 ||



## కెవి మోటల్‌లో అక్రమాలు!

◆ తనిఖీలో గుర్తించిన పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ బాలాజీ

గుంటూరు, మహానాడు: గుంటూరు జిల్లాలోని పర్యాటక శాఖకు చెందిన కెవి మోటల్‌ను బుధవారం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఆకస్మిక తనిఖీ చేశారు. కెవి మోటల్ నిర్వహణలో పలు లోపాలను గుర్తించారు. పర్యాటక శాఖతో కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధంగా హెూటల్ నిర్వాహకులు వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పు పట్టారు. అనధికారికంగా, తగిన అనుమతులు లేకుండా బోట్లను నడుపుతున్న బోట్లను గుర్తించిన చైర్మన్ నిర్వహకులపై మండిపడ్డారు. వెంటనే అన్ని అక్రమ కార్యకలాపాలను నిలిపివేయాలని, అనధికారిక బోట్లను తొలగించాలని నూకసాని నిర్వాహకుల ను ఆదేశించారు.







వేమూరు మార్కెట్ యార్డ్ కమిటీ ఆవరణలో ది గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వారి ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు.



## కోటప్పకొండపై టెలిఫిల్మ్

నరసరావుపేట, మహానాడు: ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండలో కోటప్పకొండ స్థల మహత్యం టెలిఫిల్మ్ కి బుధవారం స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయటానికి కంకణం కట్టుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు నరసింహారాజు, డైరెక్టర్ దిలీప్ రాజా ఆధ్వర్యంలో ఈ ఫిల్మ్ తీయటం సంతోషంగా ఉంది.. కోటప్పకొండకు శివరాత్రి రోజు లక్షల మంది వస్తుంటారని ఎమ్మెల్యే తెలిపారు.

## ఎంపీ ఈటలపై కేసు

హైదరాబాద్, మహానాడు: ఎంపీ ఈటల రాజేందర్‌పై కేసు నమోదు అయింది. గ్యార ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోచారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఏకశిలా నగర్‌లో సెక్యూరిటీ



డ్యూటీలో ఉండగా.. ఈటల రాజేందర్‌తో పాటు 30 మంది దాడి చేశారంటూ పోలీసులు ఫిర్యాదు అందింది.

## మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్

◆ జేఎస్ డబ్ల్యూ రూ.800 కోట్ల పెట్టుబడులు

◆ రాష్ట్ర ప్రభుత్వంతో దావోస్‌లో కుదిరిన ఒప్పందం

హైదరాబాద్: రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్ డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ




యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జెఎస్ డబ్ల్యు డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జె ఎస్ డబ్ల్యు యూఏవీ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఐటీ, ఫార్మాతో పాటు అన్ని రంగాల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, ఈ ఒప్పందంతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.



మోటూరు గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

◆ మంత్రి గొట్టిపాటితో సంఘం నేతల భేటీ

అమరావతి, మహానాడు: తమ సమస్యలు పరిష్కరించాలంటూ.. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నేతలు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తో భేటీ అయ్యారు. సచివాలయంలో బుధవారం జరిగిన ఈ భేటీలో పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సచివాలయాల పరిధిలో ఉన్న సుమారు 7,400 మంది గ్రేడ్ 2 జూనియర్ లైన్ మెన్ లను విద్యుత్ శాఖలో తీసుకోవడంతోపాటు నాలుగు డిస్కంలను ట్రాన్స్ కో పరిధిలోకి తీసుకు రావాలని సంఘం నేతలు కోరారు.

విద్యుత్ శాఖలోని కాంట్రాక్ట్ కార్మికులకు కూడా శాఖాపరంగానే జీతాలు అందించాలని విన్నవించారు. పని ఒత్తిడిని అధిగమించే విధంగా ఉద్యోగులకు విధులు కేటాయింపు జరగాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన నిధుల నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కు గత ప్రభుత్వం చెల్లించిన రూ.25,000 కోట్లను కూడా తిరిగి సంస్థలో జమ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వీటితో పాటు కొన్ని శాఖాపరమైన సమస్యలను కూడా పరిష్క రించాలని మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని కార్మిక సంఘం నేతలకు హామీ ఇచ్చారు. సంఘం నాయకులు పర్వతనేని సాంబశివరావు, ఎమ్.శ్రీరామ మూర్తి, వెంకటేశ్వరరావు పలువురు నేతలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### మంత్రి గొట్టిపాటిని కలిసిన ఆక్వా రైతులు

అధిక లోడ్‌తో పాటు ట్రాన్స్‌ఫార్మర్ రుసుములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు ఆక్వా రైతులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను బుధవారం సచివాల యంలో కలిశారు. తమ సమస్యలను మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి... వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి... ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కామిరెడ్డి ఈశ్వరరావు, డీవీవీఎస్ చౌదరితో పాటు పలువురు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## 'ఉక్కు'ను ఆదుకుంది కూటమి సర్కారే!

◆ కిడారి శ్రావణ్ కుమార్

అల్లూరి, మహానాడు: వేలాది మంది తెలుగు వాళ్ళు వీరోచిత పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి సంపాదించుకున్న సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం అని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన ఇక్కడ బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ కర్మాగారానికి ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం వల్ల అప్పుల్లో కూరుకుపోయిందని చెప్పారు. ఈ సంక్షోభం నుండి గట్టెక్కాలంటే 18వేల కోట్లు అయినా అవసరం అని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామికి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపీ భరత్‌లు విన్నవించారని తెలిపారు. ఈ మేరకు స్పందించిన కేంద్ర మంత్రి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించారన్నారు. ఇది చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి స్టీల్ ప్లాంట్‌పై ఉన్న మమకారానికి నిదర్శనమన్నారు.

ఈ కార్యక్రమంలో బాకురు సర్పంచ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకట రమణ రాజు, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు, దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి, జన సేన మండల అధ్యక్షుడు కోటేశ్వర పడాల్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు రాజు కుమార్, బీజేపీ నాయకులు గంగరాజు, టీడీపీ



నాయకులు మురళి స్వామి, జగదీష్, రాజేంద్ర, తిరుపతి, రాజు, శాంతి, రాజు, అచ్చి బాబు, శ్రీనివాసరావు, మహేష్, లైకొన్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేతో అక్రమాలకు చెల్లు!

◆ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

దెందులూరు, మహానాడు: భూతగాదాలు పరిష్కరించడం, అక్రమార్కుల భూ కబ్జాలు అరికట్టి, సామాన్య ప్రజలకు భరోసా కల్పించటమే భూముల రీ సర్వే కార్యక్రమ లక్ష్యం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడు మండలంలోని వసంతవాడ గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. రీ సర్వే ప్రాజెక్ట్ అమలు తీరుపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. సర్వే లక్ష్యం, సర్వే విధానం, సాంకేతిక విధానాలను రైతులకు అవగాహన కల్పించాలని, రీ సర్వే ఎంత పారదర్శకంగా జరగుతుంది అనే అంశాన్ని ప్రజలకు సవివరంగా వివరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. దాదాపు వందేళ్ళ తర్వాత భూముల రీ సర్వే చేపట్టారని, దశాబ్దాల కిందట జరిగిన సరిహద్దు రాళ్ళు కనపడక ఎన్నో చోట్ల సర్వే సమయంలో భూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెదపాడు మండల పార్టీ అధ్యక్షుడు లావేటి



శ్రీనివాస్, టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాంప్రసాద్, గుత్తా అనిల్, గారపాటి రామసీత, మోరు శ్రావణి, మందపాటి వేంకటేశ్వర రావు, ఎమ్మార్వో కృష్ణజ్యోతి, ఎంపీడీవో అమీల్ జామ సహా పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయ కులు, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 'ఫ్రెండ్లీ పోలీసింగ్' ఉండాలి

◆ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ, మహానాడు: విజయవాడలో ఉన్న ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా వుండాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో జరిగిన 'సురక్ష' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎంపి కేశినేని శివనాథ్ కలిసి సురక్ష కమిటీలను ప్రారంభించారు.

గత పోలీస్ కమిషనర్ నగరంలో ఏదోక సమస్య సృష్టించేవారు. కానీ ప్రస్తుతం కమిషనర్ రాజశేఖర్ బాబు ఏ సమస్యనైనా ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరిస్తూ, సమన్వయంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ప్రజాప్రతినిధుల సహకారం కమిషనర్‌కు ఉంటాయన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే అన్ని పోలీస్ స్టేషన్స్ డ్రోన్స్ కలిగి వుండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే ఎన్టీఆర్





కమిషనరేట్ పిలుపు అందుకుని జిల్లాలోని వ్యాపార వేత్తలు 1100 సిసి కెమెరాలకు సహకారంతో అందించటం ఆనందంగా వుందన్నారు. రాజధాని ప్రాంతంలో వున్న విజయవాడ పోలీసులకు పని భారం బాగా పెరిగిందని, పోలీస్ శాఖకి కావాల్సిన సిబ్బందిని, వాహనాలను అందించాలని హెూంమంత్రి అనితను ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. అలాగే విజయవాడ వన్ టౌన్‌లో పోలీస్ క్వార్టర్స్ బాగుచేయించటంతో పాటు, పాతబడిన పోలీస్ స్టేషన్స్ భవనాలను ఆధునీకరించాలని ఎంపి విన్నవించారు.

ఎంపీ కేశినేని శివ నాథ్, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సురక్ష కోర్ కమిటీ సభ్యులను సత్కరించారు. ఈగల్ వెహికల్స్ ను కూడా ఎంపీ ప్రారంభించారు. అలాగే సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హెూం మినిస్టర్ అనిత, డి.జి.పి.ద్వారక తిరుమల రావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వసంత కృష్ణ ప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతాయ్య, కొలికపూడి శ్రీనివాస రావు, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు లతో కలిసి విజయవాడ ఎంపి పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు.



## కొడిమ్యాల గ్రామసభలో నిరసన తెలిపిన చెన్న దేవయ్య


ప్రజా పాలనలో గతంలో దరఖాస్తు చేసుకున్న ఎంటర్ చేయలేదని, రెండోసారి దరఖాస్తు చేసుకున్న సైట్ ఓపెన్ అయితలేదనే సాకులు చెబుతున్న అధికారుల ముందు నేలపై పడుకుని నిరసన తెలుపుతున్న కొడిమ్యాల గ్రామస్థుడు చెన్న దేవయ్య



ఉత్తరాఖండ్ పర్యటనలో అస్వస్థకు గురై గుండెకు శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ని ఆయన నివాసంలో పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్.



ఉత్తరప్రదేశ్‌లోని కుంభమేళాలో "ఆయూబ్ ఖాన్" అనే ఉగ్రవాదిని అరెస్టు చేశారు. అతను సాధువుగా వచ్చి మన సాధువులతో కలిసిపోయాడు. అతని కల్ట్ బోధించే అతి పెద్ద నేరానికి కుట్ర పన్నాడు.



కొత్త రేషన్ కార్డుల జారీ పై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పౌరసరఫరాల శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ పాల్గొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సులో పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరుగు ప్రయాణంలో ల్యాప్ టాప్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని, పలు సలహాలు, సూచనలు చేశారు.




విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషబ్ ప్రేమ్ జీతో మంత్రి లోకేష్ భేటీ.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 23, జనవరి 2025 ‖



## వరద బాధితుల సాయంలో 'అవినీతి'!

- నగర మేయర్ నాయుడు ఆరోపణ

గుంటూరు, మహానాడు: విజయవాడ బుడమేరు వరద బాధితుల సహాయార్థం గుంటూరు నగర పాలక సంస్థ వెచ్చించిన 9.24 కోట్ల విలువైన నిధులు పక్కదారి పట్టాయని గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం నగర పాలక సంస్థలోని మేయర్ ఛాంబర్ లో మీడియా సమావేశం నిర్వహించి, మాట్లాడారు.

బుడమేరు వరదల సమయంలో అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో, కమిషనర్ తమ దృష్టికి తీసుకురాగా వరద బాధితులకు అండగా ఉండాలని కమిషనర్ కి తానే సూచించమన్నారు. వరద బాధితుల సహాయార్థం గుంటూరు నగర పాలక సంస్థ వెచ్చించిన 9.24 కోట్ల నిధులపై కౌన్సిల్ సమావేశం లో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ సరైన



సమాధానం ఇవ్వకుండా,సభ నుండి వాకౌట్ చేశారు. బుడమేరువాగు ఘటనపై చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని కమిషనర్ కి సూచించిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి సమావేశం జరగకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ అవినీతిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఫిర్యాదు చేశామని, దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం స్పందిస్తారని ఆశిస్తున్నామన్నారు.




దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్

## తిరుపతి ఘటనపై న్యాయ విచారణ!

అమరావతి, మహానాడు: తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణకు ఆదేశం జారీ అయింది. జ్యుడీషియల్ విచారణకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సత్యనారాయణ మూర్తిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ఈ దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు.

## సూర్యఘర్, కుసుమ్ పథకాలపై
# అవగాహన కల్పించాలి

- సీఎస్ విజయానంద్

అమరావతి, మహానాడు: రాష్ట్రంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. సూర్యఘర్, కుసుమ్ పథకాలకు సంబంధించి బుధవారం రాష్ట్ర సచివాలయంలో సిఎస్ అధ్యక్షతన ప్రథమ రాష్ట్ర స్థాయి కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడారు. సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో నివాస గృహాలు వారి సొంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని



ప్రవేశపెట్టినట్టు తెలిపారు.

ఈ పథకాన్నిజాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ , రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు అమలు చేస్తాయని తెలిపారు. ఈ పథకం కింద డిస్కమ్‌లు తమ సంబంధిత ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. ఈ రెండు పథకాలపై రాయితీలు ఉన్నాయని తెలిపారు. అంతకు ముందు ఏపీ జెన్కో ఎం.డీ కేవీఎన్ చక్రధర్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీయం సూర్యఘర్, పీయం కుసుమ్ పథకాల అమలుకు సంబంధించిన వివిధ మార్గదర్శకాలను వివరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏపీ ట్రాన్సుకో జెఎండి కీర్తి చెరుకూరి, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న 'బీసీ' మంత్రి!

అమరావతి, మహానాడు: పాణ్యం నియోజకవర్గంలో నంద్యాల రోడ్డులోని తుమ్మరాజు పాలెంలో రోడ్డు ప్రమాదానికి గురై ఓ మహిళ స్పృహ కోల్పోయింది. అదే సమయంలో హైదరాబాద్ నుంచి బనగానపల్లెకు వస్తున్న క్రమంలో బాధిత మహిళను చూసి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పందించారు. క్షతగాత్రురాలిని వెంటనే పాణ్యం ప్రభుత్వ ఆస్పత్రికి తన కాన్వాయ్ లో తరలించి, మెరుగైన వైద్యసాయం అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి మానవత హృదయంతో స్పందించిన తీరుకు పలువురు అభినందించారు.



## మైనారిటీల ఆర్థికాభివృద్ధికి
# రాయితీ రుణాలు

- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్

అమరావతి, మహానాడు: రాష్ట్రంలోని మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, మైనార్టీల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టినట్టు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి అర్హత కలిగిన మైనార్టీలకు స్వయం ఉపాధి, నైపుణ్య, ఉపాధి కల్పన కోసం రూ.326 కోట్లు ఖర్చు చేసేందుకు, క్షేత్రస్థాయిలో అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిందని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

మైనార్టీలకు రాయితీ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం తరఫున రూ.152.50 కోట్లు, వెచ్చింపునకు పాలనాపరమైన అనుమతులను జారీ చేస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. మరో 50% రూ.152.50 కోట్లు రుణ మొత్తాన్ని బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పనకు అదనంగా రూ. 21.07 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.



బ్యాంకు లింకేజీ ద్వారా రాయితీ రుణాలను 19,790 మందికి, నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పన ద్వారా 29,428 మందికి మొత్తం లబ్ధిదారులు 49,218మంది ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూతను ఇవ్వబోతున్నట్టు వెల్లడించారు.



## నెరవేరిన ముఖ్యమంత్రి హామీ

- పారిశుద్ధ్య కార్మికులకు రూ.లక్ష బహుమతి
- పంపిణీ చేసిన కలెక్టర్ శ్రీధర్

కడప, మహానాడు: పారిశుద్ధ్య కార్మికుల కృషిని గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు నగదు బహుమతిని బుధవారం తన ఛాంబర్‌లో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టరు మాట్లా డారు. మైదుకూరు మున్సిపాలిటికి చెందిన పారిశుద్ధ్య కార్మికులు పి.అమ్ములమ్మ, జి. చెన్నమ్మ, యం.గంగాధర్‌లు విలువలు పాటిస్తూ విధులపట్ల అంకితభావంతో సేవలందిస్తున్నారన్నారు.

ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకే విధులకు హాజరై మైదుకూరు రోడ్లు, టౌన్, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని తెలిపారు. వీరి కృషి, పట్టుదలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18 న మైదుకూరు సభలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు కార్మికులకు మూడు లక్షల నగదు బహుమతినిప్రకటించారన్నారు.తమ సేవలను గుర్తించినందుకు కార్మికులు ముఖ్య మంత్రికి, కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జేసి అదితి సింగ్,మైదుకూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

# రేవంత్ .. మీ సొంత ఊరికి పోదామా?

- మా గాడిచర్లపల్లికి వస్తావా చెప్పు?
- రుణమాఫీ ఎంతమందికయిందో ఎంతమంది కాలేదో చూపిస్తా
- ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కే బౌన్స్ అయితే ప్రభుత్వ పరువు పోయినట్టే.
- నిర్బంధాల మధ్య గ్రామసభలు
- ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి?
- దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుంది
- ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ చేయడంలో విఫలమైంది
- ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలి
- ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారు
- ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నారు
- ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడింది
- సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15 వ వార్డ్‌లో నిర్వహించిన వార్డ్ సభలో మాజీ మంత్రి హరీష్ రావు.

సిద్దిపేట: నవంబర్ 30 నాడు 2750 కోట్లకు మహబూబ్ నగర్ లో రుణమాఫీ చెక్కు ముఖ్యమంత్రి ఇస్తే ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదు. ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కే బౌన్స్ అయితే ప్రభుత్వ పరువు పోయినట్టే. ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి రైతుల కోసం ఇచ్చిన చెక్కు రాకపోతే ఇచ్చే బాధ్యత లేదా?

15000 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్ వేస్తా అంటున్నావ్, 5000 కోట్లతో మీ ఊరికి ఆరు లైన్ల రోడ్డు వేసుకుంటున్నావు. మీ ఊరికి రోడ్ ఏసుకునేందుకు పైసలు ఉంటాయి..మూసి సుందరీకరణకు పైసలు ఉంటాయి ఔటర్ రింగ్ రోడ్డుకు పైసలు ఉంటాయి కానీ రైతులకి ఇవ్వడానికి డబ్బులు ఉండవా?

ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లి కేషన్ పెట్టాం. ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నాం అని ప్రజలు అంటున్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ చేయకపోవడం వల్ల, కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని అంటున్నాడు. గాడిచర్లపల్లి చిన్న గ్రామం. ఇక్కడ రుణమాఫీ కానీ



రైతులే ఎక్కువ ఉన్నారు. రేవంత్ రెడ్డి.. మీ సొంత ఊరికి పోదామా? మా గాడిచర్లపల్లికి వస్తావా చెప్పు? రుణమాఫీ ఎంతమందికయిందో ఎంతమంది కాలేదో చూపిస్తా.

ఆకుల రాజుకు 1.35 లక్షల రుణం ఉంటే ఇంకా రుణమాఫీ కాలేదు. ప్రజాపాలనను దరఖాస్తు పెట్టుకున్నాడు.కుసుంబ నగేష్ కు లక్ష రూపాయలు వ్యవసాయ రుణముంది.ఇంకా మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాగమ్మగారి పూజకు లక్ష రూపాయల రుణం ఉంది. నర్సింగ రావుకు 47 వేల రూపాయలు. ఏల్పుల రాములుకు 42 వేల రూపాయల అప్పు ఉంది.వీళ్లంతా లక్షలోపు రుణమున్నవారే ఇంకా ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని గ్రామసభలు దరఖాస్తు పెట్టుకున్నారు.

ముఖ్యమంత్రి 2 లక్షల పైనున్న రుణాన్ని కడితే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాడు. ముఖ్యమంత్రి అబద్ధం చెప్తారని ఎవరూ అనుకోరు. ముఖ్యమంత్రి మాటలు విని 68 వేల రూపాయలు అప్పు తెచ్చి కడితే, ఇప్పటివరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాలేదని గ్రామసభలో దరఖాస్తు పెట్టుకున్నాడు.

ప్రజాపాలనలో రుణమాఫీ కాలేదని దరఖాస్తులు వచ్చాయి.

ముఖ్యమంత్రి హైదరాబాదులో ఉండడం కాదు, ఊర్లలో గ్రామసభలోకి రావాలి. పోలీస్ పహారాల మధ్య గ్రామసభలు నిర్వహించి మాట్లాడితే అరెస్టు చేస్తున్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రుణమాఫీ పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలి. నిన్న రాష్ట్రంలో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాన్ని చీమ కుట్టినట్లయినా లేదు. గాడిచర్ల పల్లి గ్రామసభలో రైతులు అడుగుతున్నారు. వానకాలం రైతుబంధు డబ్బులు ఎప్పుడు వేస్తారు అని అడుగుతున్నారు. రైతుల పక్షాన ప్రభుత్వాన్ని అడుగుతున్నాం.వానకాలం, యాసంగి కలిపి..ఇచ్చిన మాట ప్రకారం 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

2014లో కేసీఆర్ పెంచితే 2024 లో కూడా అదే పరిమితితో రేషన్ కార్డు ఇవ్వడం దుర్మార్గం. ఇండ్ల విషయంలో ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారు. ఏడాది పూర్తయింది ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? ఎస్సీ,ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి ఇప్పటివరకు ఒక ఇల్లు కూడా కట్టించలేదు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ ఎస్టీలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రకరకాల సాకులతో కోతలు పెట్టి కోటిమంది కూలీలు ఉంటే ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నారు. ఆరు పైసలు ఇచ్చి 94 పైసలు ఎగబెడుతున్నారు. రుణమాఫీ 30 పైసలు ఇచ్చి, 70 పైసలు ఎగబెట్టారు.

2500 మహాలక్ష్మి పథకం ఎప్పుడు ఇస్తారు అని మహిళలు అడుగుతున్నారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడింది. జార?ండ్ లో హేమంత్ సొరెన్ గారు గెలిచిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు 2500 ఇస్తున్నారు. పక్క రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినంక పెన్షన్లు పెంచిన 4000 రూపాయలు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి..అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్?








# గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఏపీ అనుకూలం

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందుకు ఏపీతో ఒప్పందం చేసుకుంది.

### పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. 'పెట్రోనాస్' మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

### పెప్సీకో అధిపతులతో సమావేశం

పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సీకో బెవరేజస్.. విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు.

బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయంలో ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి..స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఏపికి రావాలని వారిని ఆహ్వానించారు.

11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, జనవరి 2025 ||


## డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో ఐటీ సోదాలు

హైదరాబాద్, మహానాడు: సినీ ఇండస్ట్రీలో మంగళవారం ఉదయం నుంచి ఐడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థల ఆఫీసులు, నిర్మాతల నివాసాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏకకాలంలో మెరుపు దాడులు చేపట్టారు. ఇప్పటి వరకు నిర్మాతలు, ఫైనాన్షియర్లపై మాత్రమే ఐటీ దాడులు జరుగగా ఇప్పుడు దర్శకుడు సుకుమార్ ఇంట్లోనూ ఐటీ దాడులు జరుగుతున్నా యి. డైరెక్టర్



సుకుమార్‌ను ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఇంటికి తీసుకు వెళ్లినట్టుగా తెలుస్తోంది. పుష్ప 2 మూవీకి తీసుకున్న రెమ్యూనరేషన్, ఆదాయ వివరాలపై ఆరాతీస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నారు.

మరో వైపు ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నివాసాలు, కార్యాలయాల్లో రెండో రోజూ అధికారులు తనిఖీలు చేశారు. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్, మ్యాంగో మీడియా కార్యాలయాల్లోనూ సోదాలు జరుగుతున్నా యి. ఆర్థిక వ్యవహారాలకు సంబం ధించి పలు పత్రాలను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ దాడులు చేస్తున్న ఈ నిర్మాతల చిత్రాలు ఇటీవల బ్లాక్ బాస్టర్ విజయాలను అందుకున్నాయి. మైత్రీ మూవీస్ నిర్మించిన పుష్ప 2 కలెక్షన్ల సునామీ సృష్టిం చింది. ఈ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహించిన విషయం విదితమే.

## 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ నా కెరీర్‌లో ఓ హిస్టరీ: అనిల్ రావిపూడి

**'ఈ పదేళ్ళు ప్రతి సినిమా ఒక వండర్ ఫుల్ ఎక్సపీరియన్స్. ప్రతి హీరోతో ఒక అద్భుతమైన రిలేషన్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ఆడియన్స్ గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒకొక్క మెట్టు ఎక్కిస్తూ ఫైనల్‌గా ఈ పొంగల్‌కి 'సంక్రాంతికి వస్తున్నాం'తో ఓ అద్భుతమైన విజయం ఇచ్చారు. 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ నా కెరీర్‌లో ఓ హిస్టరీ' అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. దర్శకుడిగా ఆయన జర్నీకి జనవరి 23తో పదేళ్ళు. ఈ సందర్భంగా విలేకరుల సమవేశంలో ముచ్చటించారు అనిల్ రావిపూడి.**

దర్శకుడిగా ఈ పదేళ్ళ జర్నీ ఎలా అనిపించింది ? ఎలాంటి హైస్ , లోస్ చూశారు ?

లక్కీగా ఆడియన్స్ సపోర్ట్ తో అన్నీ హైసే చూశాను. ఈ పదేళ్ళలో చేసిన ప్రతి సినిమా ఒక ఎక్సపీరియన్స్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ఆడియన్స్ గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒకొక్క మెట్టు ఎక్కిస్తూ ఫైనల్ గా ఈ పొంగల్ కి 'సంక్రాంతికి వస్తున్నాం'తో అద్భుతమైన విజయం ఇచ్చారు. ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ క్రెడిట్ అంతా ఆడియన్స్ కే ఇస్తాను. 'సంక్రాంతికి వస్తున్నాం' మామూలు సక్సెస్ కాదు. ఆరు రోజుల్లో వందకోట్ల షేర్, వన్ వీక్ లో 200 కోట్లు క్రాస్ చేయడం అంటే ఓ అద్భుతం. ఇది నా కెరీర్ లో హిస్టరీ. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ కి ఈ బలం వుందని ఆడియన్స్ చాలా స్ట్రాంగ్ గా స్టేట్మెంట్ ఇచ్చారని అనిపిస్తోంది.

### మీరు కెరీర్ మొదలుపెట్టినప్పుడు అనుకున్న గోల్‌కి రీచ్ అయ్యారా ?

డైరెక్టర్ కావడం నా డ్రీం. అది 'పటాస్' తో తీరిపోయింది. ఇదంతా బోనస్ గా భావిస్తున్నాను. నాకు లైఫ్ ఇచ్చింది ఆడియన్స్. వారికి పైసా వసూల్ ఎంటర్ టైన్మెంట్ ఇవ్వడమే నా టార్గెట్. అదే చేసుకుంటూ వస్తున్నాను. ఈ పదేళ్ళు ప్రతి సినిమా ఒక వండర్ ఫుల్ ఎక్సపీరియన్స్. ప్రతి హీరోతో ఒక అద్భుతమైన రిలేషన్. కళ్యాణ్ రామ్ లేకపోతే నా కెరియర్ లేదు. ఆయన ప్రొడ్యూస్ చేసి నన్ను డైరెక్టర్ గా నిలబెట్టారు. ఈ పదేళ్ళ క్రెడిట్ ముందు కళ్యాణ్ రామ్ కి ఇస్తాను. తర్వాత సాయి ధరమ్ తేజ్ తో సుప్రీం, రవితేజతో రాజా ది గ్రేట్, వెంకటేష్ తో ఎఫ్2, సూపర్ స్టార్ మహేష్ తో సరిలేరు నీకెవ్వరు, మళ్లీ వెంకీ తో ఎఫ్3, బాలకృష్ణ తో భగవంత్ కేసరి మళ్లీ వెంకీతో సంక్రాంతికి వస్తున్నాము.. ప్రతి హీరోతో ప్రతి సినిమా ఒక మెమరబుల్ ఎక్స పీరియన్స్. నేను సినిమాలు చూస్తూ విజిల్స్ కొట్టిన హీరోలతో కలిసి పనిచేయడం అల్టిమేట్ ఫీలింగ్.

'సంక్రాంతికి వస్తున్నాం'కు వస్తున్న కాంప్లిమెంట్స్ చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఫీలౌతున్నాను. 'మా అమ్మ ముప్ఫై ఏళ్ల తర్వాత సినిమాకి వచ్చింది' అని ఓ ఫ్రెండ్ ఫోటో షేర్ చేస్తూ మెసేజ్ పెట్టాడు. కొంతమంది వీల్ చైర్ లో వచ్చీ మరి సినిమా చూశారు. సినిమాకి దూరమైన ఆడియన్స్ మళ్ళీ థియేటర్ కి రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది.

ఇది ఫ్యామిలీ జోనర్‌కి వున్న బలం. ఫ్యామిలీ జోనర్ నా స్ట్రెంత్. ఈ జోనర్ లో సినిమా చేసినప్పుడు ఇంకాస్త కాన్ఫిడెంట్ గా అల్లరి చేస్తూ మంచిగా తీస్తాను(నవ్వుతూ). ఎంటర్ టైన్మెంట్ ఆడియన్స్ నాకు ఇచ్చిన వెపన్. దాన్ని లైఫ్ లైన్ గా ఎప్పుడూ వాడుకుంటాను.

### పదేళ్ళ కెరీర్ లో ఏం సంపాదించగలిగారు ?

నా సినిమాని చూస్తూ సపోర్ట్ చేస్తున్న ఆడియన్స్ ప్రేమ. ఈ పదేళుళ్గా నాకు వచ్చిన ఆస్తి అదే. దీన్ని సినిమా సినిమాకి పెంచుకుంటూ వెళ్తున్నా. సంక్రాంతికి వస్తున్నాంతో నా ఆస్తి విలువేంటో ఆడియన్స్ మళ్ళీ చూపించారు. ఆడియన్స్ ప్రేమ పరంగా నేను మల్టీ మిలీనియర్ ని.(నవ్వుతూ).

### సంక్రాంతికి వస్తున్నాం కథ రాసుకున్నప్పుడే ఇంత పెద్ద విజయాన్ని ఊహించారా ?

ఎఫ్ 2 లాంటి మంచి ఎంటర్ టైనర్ తీద్దామని అనుకున్నాను. ఎఫ్ 2 లా ఆడితే చాలు అనుకున్నా, ఇది మా అంచనాలుకు మించి ఆడుతోంది. ఎనిమిదో రోజు కూడా సినిమా ఫిగర్స్, రెవెన్యు షాకింగ్ గా వుంది. ఇది చాలా సర్ ప్రైజింగ్ గా వుంది. ఫైనల్ నెంబర్ కూడా అందరూ సర్ ప్రైజ్ అయ్యే నెంబర్ ఉండబోతోంది. ఇది వెంకటేష్ కి, మా టీం అందరికీ ఆడియన్స్ ఇచ్చిన గొప్ప తీర్పు.

### సంక్రాంతి సీజన్ మీకు కలిసొచ్చిందని భావిస్తున్నారా?




సీజన్ 20% అడ్వాంటేజ్ ఉంటుంది. 80% కంటెంట్ లో విషయం ఉండాలి. సీజన్ సినిమాని కాపాడుతుందని నేను ఎప్పుడు బిలీవ్ చేయను. సినిమా బాగుంటే మాత్రం నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్తుంది. ఆ అడ్వాంటేజ్ ప్రతి సినిమాకి ఉంటుంది. ఈ సినిమాలో కంటెంట్ పరంగా మేము కొత్తగా ఫీల్ అయింది ఒక భార్య, ఒక మాజీ ప్రేయసితో ఒక వ్యక్తి ప్రయాణం. ఈ మధ్యకాలంలో ఇలాంటి టెంప్లేట్ నేను ఎక్కడా చూడలేదు. ఇది చాలా ఫ్రెష్ గా ఫీల్ అయ్యారు. అది సినిమా అంతటా కమ్యూనికేట్ చేయగలిగాను. ఆడియన్స్ కంటెంట్ ని కొత్తగా ఫీల్ అవ్వడం వల్లే ఇంత గొప్ప జడ్జిమెంట్ ఇచ్చారని భావిస్తున్నాను.

### ప్రమోషన్స్ కూడా చాలా ప్లాన్డ్‌గా చేసాం.

నాతోపాటు వెంకటేష్ జాయిన్ అవ్వడం అనేది ఒక అద్భుతం. ఆయనకున్న స్టార్డంకి రీల్స్ చేయడం, స్కిట్స్ చేయడం.. ఇవన్నీ పబ్లిక్ పరిశీలించారు. ఈ సినిమాలో ఏదో ఉంది వెల్లి చూడాలనే ఆసక్తి ఆడియన్స్‌లో కలిగింది.

## 'బ్యాడ్ బాయ్ కార్తీక్', ఇంటెన్స్' ఫస్ట్ లుక్



హీరో నాగశౌర్య ప్రస్తుతం ఓ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగశౌర్య పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే పవర్ ఫుల్ టైటిల్ ని ఖరారు చేశారు. టైటిల్ నాగ శౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్ ని సూచిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ లో వ్యాన్ వెనుక కూర్చుని ఇంటెన్స్ లుక్ తో ఫెరోషియస్ అవతార్ లో కనిపించారు. అతని నుదిటిపై రక్తంతో కూడిన "మూడు గోవింద నామాలు", చేతులపై రక్తపు మరకలు కనిపిస్తున్నాయి. వ్యాన్ పై వున్న స్టిక్కర్ ""%సఎసవత్ఖుఝుస%" లో "%దీూణ%" అనే పదాన్ని తొలగించడం అతని పాత్ర దూకుడు స్వభావాన్ని, యాక్షన్-ప్యాక్డ్ స్టయిల్ ని సూచిస్తుంది. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్ గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు.

## సమాజం కోసం రూపొందించిన చారిత్రాత్మక "రజాకార్"


బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాటా



సత్యనారాయణ దరకత్వం వహించారు. గతేడాది థియేటర్స్ లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమా ఈ నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో వరల్డ్ డిజిటల్ ప్రీమియర్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ - సినిమాలను డబ్బు కోసం, ఎంటర్ టైన్ మెంట్ కోసం చేస్తుంటారు. కానీ మేము రజాకార్ సినిమాను ఒక బాధ్యతతో చేశాం. నిజాం పాలనలో రజాకార్లు సాగించిన అకృత్యాలను కళ్లకు కట్టినట్లు చూపించాలనే ప్రయత్నం చేశాం. రేపటి తరాలు రజాకార్ల అకృత్యాలను తెలుసుకోవాలి. మరోసారి అలాంటి వారు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ఈ సినిమా నిర్మించే క్రమంలో నాకు ఎన్నో బెదిరింపులు వచ్చాయి. నన్ను నా కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారు. కానీ నేను భయపడలేదు. సినిమాను నిర్మించాను. ఐఎండీబీలో 9.5 రేటింగ్ వచ్చింది. గోవా ఫిలిం ఫెస్టివల్ లో సన్మానం చేశారు. మా టీమ్, మా డైరెక్టర్ య్టాటా సత్యనారాయణ సపోర్ట్ తో సినిమా సక్సెస్ ఫుల్ గా ప్రేక్షకులకు రీచ్ చేయగలిగాం. సొసైటీకి ఇది నేను ఇచ్చిన కాంట్రిబ్యూషన్ అనుకుంటా. ప్రజల నుంచి వచ్చిన స్పందన నాకు ఎంతో సంతృప్తిని మిగిల్చింది. ఈ సినిమాను మరో ప్రొడ్యూసర్ చేయలేదని చెప్పగలను. ఇప్పుడు మన తెలుగు వారి ఓటీటీకే మూవీ ఇవ్వాలని ఆహాలోకి తీసుకొస్తున్నాం. ఈ నెల 24వ తేదీ నుంచి ఆహాలో మా సినిమా ప్రీమియర్ కు వస్తోంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు.

## 'ఒక పథకం ప్రకారం' హీరో సాయిరాం శంకర్

'143', 'బంపర్ ఆఫర్' వంటి చిత్రాలతో ప్రామిసింగ్ హీరో అనిపించుకున్న సాయిరాం శంకర్ నుండి రాబోతోన్న మరో విభిన్న కథా చిత్రం 'ఒక పథకం ప్రకారం'. దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిల్మ్స్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను తెలిపేందుకు మంగళవారం




హైదరాబాద్‌లో చిత్రయూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో సాయిరామ్ శంకర్ మాట్లాడుతూ... "ఒక పథకం ప్రకారం' సినిమాలో నాది లాయర్ పాత్ర. అందుకే డైరెక్టర్, నిర్మాత, నేను ఇలా లాయర్ గెటప్‌లో వచ్చాం. ఈ సినిమాలో నా పేరు సిద్ధార్థ నీలకంఠ. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు క్రిమినల్ లాయర్‌ని. క్రిమినల్ లాయరా? లేక క్రిమినలా? జరిగిన క్రైమ్‌తో ఈ లాయర్‌కు సంబంధం ఉందా? లేదా? ఇలా ఈ సినిమా క్రైమ్ సస్పెన్స్‌తో ఇంటెన్సిటీ థ్రిల్లింగ్ ఇస్తుంది. దర్శకుడు వినోద్ విజయన్ ప్రొడ్యూస్ చేసిన ఒక సినిమా బెర్లిన్ అవార్డ్‌ను గెలుచుకుంది. 'ఒట్టాల్' అనే ఆ సినిమా నేషనల్ అవార్డును కూడా గెలుచుకుంది. అంటే ఆయన నేషనల్ అవార్డ్ విన్నర్. వినోద్‌తో నాకు 2005 నుండి పరిచయం ఉంది. అప్పటి నుండి మా మధ్య స్నేహం నడుస్తూనే ఉంది. ఎప్పుడూ సినిమా చేయడానికి కుదరలేదు. కానీ ఈ కథ చెప్పినప్పుడు నేచరే పంపించి ఉంటుందని అనిపించింది. వినోద్‌తో పాటు వినీత్ అనే అతను ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడు, వారిద్దరూ నాకు కామన్ ఫ్రెండ్స్ కావడంతో.. ఇద్దరికీ నా పేరే మైండ్‌లో ఉంది. అలా నా దగ్గరకు ఈ కథ వచ్చింది. ఈ సినిమాను నేను చాలా ఇష్టపడి చేశాను. నాకు వచ్చిన గ్యాప్‌ని ఈ సినిమా ఫిల్ చేస్తుంది. స్క్రీన్‌ప్లే, కథ, నన్ను ప్రొజెక్ట్ చేసిన విధానం అన్నీ కూడా నాకు వంద శాతం ఉపయోగపడే సినిమా. చాలా కొత్తగా ఉంటుంది. సినిమా మొదలైనప్పటి నుండి ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఫీల్ ఇస్తూ.. ఏం జరుగుతుంది అని ప్రేక్షకులు అనుకోకపోతే.. నన్ను తిట్టుకోవచ్చు.. వీడు ఇంతేరా అని మీరు అనుకోవచ్చు. కానీ ఆ ఛాన్స్ ఈ సినిమా ఇవ్వదని నాకు తెలుసు. ఈ సినిమా షూటింగ్ మొదలై రెండు రోజులు షూటింగ్ పూర్తయిన తర్వాత.. నా పాత్రలో చాలా డ్రామా ఉందని అర్థమైంది. 3 రోజుల తర్వాత నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా నుంచి దర్శకుడు తన ఫ్రెండ్‌ని పిలిపించగా.. నెల రోజుల పాటు ఆయన దగ్గర కోచింగ్ తీసుకున్నా. అంత ఇంటెన్సిటీ, న్యాచురల్ ఇందులో ఉంటుంది. ఈ సినిమా కోసమే ఇన్ని రోజులుగా వెయిట్ చేస్తున్నానేమో. నిజంగా నా వెయిటింగ్‌కి సరిపడా నాకు ఉపయోగపడే సినిమా ఇది. రెండు అద్భుతమైన సాంగ్స్ ఇచ్చారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గోపీసుందర్. ఇలాంటి పెద్ద పెద్ద సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు పనిచేశారు. వీళ్లంతా నేషనల్ అవార్డ్ విన్నర్స్. ఆర్ట్ డైరెక్టర్, మేకప్ మ్యాన్.. ఇలా అందరూ నేషనల్ అవార్డ్ విన్నర్సే. వీళ్లందరూ ఈ సినిమాకు పనిచేయడానికి కారణం వినోద్ విజయ్. వీళ్లందరితో పని చేసే అవకాశం రావడం నా అదృష్టం. వీళ్లందరూ కలిసి మాకు, నాకు కచ్చితంగా ఈ 'ఒక పథకం ప్రకారం' సినిమాతో హిట్ ఇస్తున్నారు. ఈ సినిమాపై ఇంత నమ్మకం ఎందుకంటే.. స్క్రీన్‌ప్లే అలా ఉంటుంది. క్లైమాక్స్ వరకు విలన్ ఎవరో కనిపెట్టలేరు. ఫిబ్రవరి 7న థియేటర్లలో కలుసుకుందాం.. అందరికీ థ్యాంక్యూ" అని చెప్పుకొచ్చారు.

## నార్త్‌లో బాలయ్య తాండవం

బాలకృష్ణ, బోయపాటి శ్రీనులది మోస్ట్ సక్సెస్ ఫుల్ 'హీరో - డైరెక్టర్'గా కాంబినేషన్. వీరిద్దరి కలయికలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' సినిమాలు బ్లాక్‌బస్టర్‌లుగా నిలిచాయి. బాలయ్యలోకి మాస్ ను సరికొత్తగా ఆవిష్కరించాయి. అందుకే ఈ కాంబోలో రాబోయే "అఖండ 2" సినిమాపై అభిమానుల్లో,



ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది కచ్చితంగా బాక్సాఫీస్ ను షేక్ చేస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. "అఖండ 2: తాండవం" చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఆధ్యాత్మికత అంశాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ.. దేవుళ్ళు, దేవాలయాలు, సనాతన ధర్మం, శివ తత్త్వం ఇతివృత్తాలపై దృష్టి సారిస్తుందని నివేదికలు సూచిస్తున్నాయి. డివైన్ ఇంపార్టెన్స్ ని టైటిల్ లోగోతోనే మేకర్స్ తెలియజెప్పారు. బాలయ్యను ఒక అఘోరాగా, లార్జర్ దేన్ లైఫ్ క్యారక్టర్ లో మొదటి భాగానికి మించి అత్యంత శక్తివంతంగా ప్రజెంట్ చేయబోతున్నారట.

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో జరిగిన మహా కుంభమేళాలో 'అఖండ 2' షూటింగ్ చేసిన విషయం తెలిసిందే. కోట్లాది మంది భక్తులు హాజరైన ఆధ్యాత్మిక వేడుకలో.. బోయపాటి కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారని తెలుస్తోంది. ఇక సీనియర్ నటి శోభన ఈ సినిమాలో అఘోరిగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు టాక్ నడుస్తోంది. చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్న శోభన.. స్క్రిప్ట్ విన్న వెంటనే ఈ మూవీ చేయడానికి అంగీకరించిందట. ఇక ఇదిలా ఉంటే ఈ అఖండ2 కోసం బోయపాటి ప్రస్తుతం లొకేషన్స్ అన్నీ వెతికేస్తున్నారు. దీనికోసం చాలా కసరత్తే చేస్తున్నారు ఆయన. మరి ప్రస్తుతం ఆయన ఎన్టీఆర్ జిల్లా నందిగామ చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామం కృష్ణానది పరివాహక ప్రాంతంలో డైరెక్టర్ బోయపాటి శ్రీను పర్యటిస్తున్నారు. ఆయనతోపాటు కొంత మంది టీమ్‌ని తీసుకుని వెళ్ళి అక్కడ షూటింగ్ ఏ విధంగా చేయాలి ఏ సన్నివేశాలు చేయాలి అని ఆయన ప్లాన్ చేస్తున్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

డిజిటల్ న్యూస్ పేపర్
గురువారం 23, జనవరి 2025

జనం గుండె చప్పుడు
# మహానాడు

